నవతెలంగాణ

1

వరంగల్-ములుగు

ఆదివారం సెప్టెంబర్ 22, 2024

గంజాయి పట్టివేత

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని మూడుచక్రాతండా సమీపంలో శనివారం అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 838గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ పి.రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



గీసుగొండ : గీసుగొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి బాబూలాల్ తెలిపిన వివరాల ప్రకారం... పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై జానీపాషాకు వరంగల్ మహానగర పరిధిలోని 16వ డివిజన్ ధర్మారంలో అనుమానస్పదంగా కనిపిస్తున్న మండి బజార్‌కు చెందిన మహ్మద్ ఉబేద్‌ను పట్టుకొని తన చేతిలోని బ్యాగును పరిశీలించగా 250 గ్రాములు దాదాపు రూ.6250 విలువ గల గంజాయి లభ్యం అయిందని తెలిపారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కి పంపామని తెలిపారు.

వరంగల్ : గంజాయిని నివారించాలని ఏజే మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య అన్నారు. సీఐ మల్లయ్య ఆధ్వర్యంలో ప్రజలకు గంజాయి,మత్తు పదార్థాలుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లయ్య మాట్లాడుతూ గంజాయిని నివారించడానికి అందరి సహాయ సహకారాలు అవసరమని అన్నారు. యువత గంజాయి,మత్తు పదార్థాలకు బానిస కావద్దు అని సూచించారు.

గుడుంబా తరలిస్తున్న వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం

ద్విచక్ర వాహనాలపై అక్రమంగా గుడుంబా తరలిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. వారి వివరాల ప్రకారం.. నర్సంపేట నుండి మహబూబాబాద్‌కి భారీ మొత్తంలో గుడుంబా సరఫరా అవుతుందని పక్కా సమాచారంతో శనివారం విస్తృతంగా వాహనాల తనిఖీ చేప ట్టారు. అక్రమంగా రెండు ద్విచక్ర వాహనాలపై తరలిస్తున్న 30లీటర్ల నాటుసారాను గుర్తించినట్లు వారి పేర్కొన్నారు. గుడుంబా తరలిస్తున్న వారు బోటిమీద తండా గ్రామస్తులుగా గుర్తించారు. గుడుంబా తరలిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసుకొని గుడుంబాను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. తనిఖీలలో ఎస్ఐ శార్వాణి, సిబ్బంది స్వర్ణలత, శివరాజు, నాగరాజు, దిలీప్, రంజిత్, హైమద్, పలువురు పాల్గొన్నారు.



విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

సైకాలజిస్ట్ సత్య హ్యూమన్ రైట్స్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు ఒత్తిడిని జయించాలని సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ సత్య హ్యూమన్ రైట్స్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో శనివారం విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఒత్తిడిని జయిస్తూ క్రమ శిక్షణతో చదువుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. లక్ష్యం లేని విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోలేడని గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు నిరంతరం ఏకాగ్రతతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీశైలం, హ్యూమన్ రైట్స్ జయరాజ్ , బుగ్గ కల్పన మానవ హక్కుల న్యాయ సలహాదారు) (ఎల్ఎల్‌బి), కరీం ప్రచార అధికారి, మధు ఆర్గనైజర్ రాహుల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యేకు పితృ వియోగం

- నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

మహబూబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తండ్రి బానోత్ కేవులనాయక్ (శతాధిక వృద్ధుడు 102) మండలంలోని బాలాజీనగర్ (టీ) గ్రామ పంచాయతీలో తన నివాస గృహంలో శనివారం తుదిశ్వాస విడిచారు. శంకర్‌నాయక్ వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుడి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తదుపరి శంకర్‌నాయక్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విషయం తెలుసుకున్న పలువురు బీఆర్ఎస్ నేతలు రానున్నట్లు సమాచారం. మాజీ మంత్రితో పాటు మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, చందు రాము, ఆశ్రఫ్ పాషా, బొడ్డు రంగయ్య పాము మనోహర్, బండపల్లి వెంకటయ్య, అఖిల్ తదితరులు ఉన్నారు.



చెక్ డ్యాంకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-పర్వతగిరి


వర్ధన్నపేటలో ప్రవహించే ఆకేరు వాగుపై ఉన్న చెక్‌డ్యామ్‌కు మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు మైస సురేష్‌కుమార్ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెక్‌డ్యాం కు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం రోజున చెక్ డ్యాం తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించడంతో, పనులు నిర్వహిస్తున్న తీరును వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సెల్ ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులు, యువత చిన్న వయసులో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడానికి ప్రధాన వినాశకంగా సెల్‌ఫోన్ వినియోగించడమేనని ఎస్సై మహేందర్ అన్నారు. మండలంలోని పెద్దకోర్పోలు కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో గురుకుల ప్రత్యేక అధికారి రజిత అధ్యక్షతన విద్యార్థులు, తల్లి దండ్రులతో జరిగిన సమావేశానికి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి యుగంలో అతి చిన్న వయసు నుండి వద్దుల వరకు ప్రతి పనికి సెల్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగినదన్నారు. టీనేజీలోనే యువతులు, విద్యార్థులు ఆకర్షణకు లోనుకాకుండా నిర్దేశించుకున్న లక్ష్యం వైపు సాగాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎంతోమంది మహిళలు ఉద్యోగాల్లో, ఉన్నత స్థానాల్లో నిలుస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని లక్ష సాధన ధ్యేయంగా తల్లిదండ్రుల కలలను సహకారం చేసేలా నిర్దిష్ట ప్రణాళికతో చదువుకోవాలని సూచించారు. సమావేశంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి బి.రజిత, అధ్యాపకులు సరిత, విజయశ్రీ, సునీత, రజిత తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛతాహీ సేవాపై అవగాహన

నవతెలంగాణ-వరంగల్

నగరంలోని 12 వ డివిజన్ మార్కండేయ కాలనీలో శనివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. సానిటరీ సూపర్ వైజర భాస్కర్, జవాన్ సాంబయ్య, శ్రీకాంత్ పాల్గొని కాలనీ వాసులకు తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన కల్పిం చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బూర రమేష్, చిలుక శ్రీధర్, ముంద్రాతి అనిల్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విజ్‌డమ్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ -నర్సంపేట

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విజ్‌డమ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల వరంగల్‌లోని ఓల్డ్ సిటీ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో విజ్‌డమ్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని మంచి ఆట నైపుణ్యాన్ని కనబర్చారని పాఠశాల డైరెక్టర్ ఎస్డీ జావెద్ తెలిపారు. ఈ నెల 21నుంచి 23వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం దక్కడం గర్వకారణమన్నారు. ఈ పోటీలకు ఎంపికైన 10వ తరగతి విద్యార్థి మహమ్మద్ ఫహీం, 9వ తరగతికి చెందిన చందనను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపికై నర్సంపేట ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ సూచించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, కోచ్ ప్రశాంత్ కుమార్, పీఈటీలు రియాజ్, రాజేష్, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 202425 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2లక్షల40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, 203 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2320, కామన్ రకానికి రూ.2300 ప్రభుత్వం ధర నిర్ణయించిందని, సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్(డయల్ మైక్రో మీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం గుర్తింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసేలా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను, గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్య క్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావే శంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, డీఎం సురేఖ, డీఆర్డీఓ కౌసల్యదేవి, డీసీఓ నీరజ, డీఏఓ అనురాధ, జిల్లా తునికల కొలతల అధికారి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలపై పెరుగుతున్న హింసను అరికట్టాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మహిళలపై పెరుగుతున్న క్రూరమైన హింసను, లైంగిక వేధింపులను అరికట్టాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ బట్టల బజార్, బీటుబజార్‌లలో వివిధ షాపులలో పని చేస్తున్న మహిళా కార్మికులను కలిసి వారి సమస్యలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామస్వామి మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న వివక్షతను రూపుమాపి పురుషులతో సమానంగా మహిళలను చూడాలన్నారు. పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. కొద్ది రోజుల క్రితం పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాలో ఆర్‌జి కార్ హాస్పటల్ లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య మహారాష్ట్రలోని నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం, యూపీలో నర్సుపై జరిగిన అత్యాచారం హత్య తదితర సంఘటనలు దేశంలోని మహిళలలో, చిన్నపిల్లల తల్లిదండ్రులలో భయాందోళన కలిగిస్తుందన్నారు. దేశానికి స్త్రీయే వెన్నుముక అని మాటలు చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేవుళ్లకు, బాబాలకు ఇచ్చిన ప్రాధాన్యతను కూడా మహిళలకు ఇవ్వడం లేదన్నారు. కుటుంబ పోషణ భారమై తప్పనిసరి పరిస్థితుల్లో మహిళలు బయటకొచ్చి ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటే పాలకుల అండతో యాజమాన్యం మహిళా కార్మికుల శ్రమను విపరీతంగా దోచుకుంటూ వారిని చిన్నచూపు చూస్తుందన్నారు. దేశంలో మహిళలపై, చిన్నపిల్లలపై పెరుగుతున్న అత్యాచారాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అరికట్టాలని పని ప్రదేశాలలో మహిళలకు తగిన రక్షణ కల్పించాలని రామస్వామి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉమా, సరిత, అనసూయ, పద్మ, స్వర్ణలత, పల్లవి, సుజాత, అపర్ణ, రమాదేవి, సుధారాణి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

సమస్యల సత్వర పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్

విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఎన్‌వీ వేణుగోపాలచారి

నవతెలంగాణ-రాయపర్తి

వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కరిస్తున్నామని సిజిఆర్ఎఫ్-1 చైర్మన్ ఎన్‌వీ వేణుగోపాలచారి అన్నారు. శనివారం మండల కేంద్రం శివారులోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారనికై స్థానిక అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న విద్యుత్ అదాలత్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ వినియోగదారులకు కింది స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే కన్స్యూమర్ గ్రీవెన్స్ సెల్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఏపీఈఆర్‌సీ కమిషన్ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవా లోపాలను పరిష్కరించి తొందరగా న్యాయం చేకూర్చేందుకు విద్యుత్ చట్టం 2003 ప్రకారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక అనేది రైతులకు, వినియోగదారులకు న్యాయం చేకూర్చే విధంగా కృషి చేస్తుందన్నారు. గ్రామ, మండల విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కరంట్ సరఫరాలో తరచూ అంతరాయం, హెచ్చు తగ్గులు, మీటర్ సమస్య, ఎక్కువ బిల్లులు, బిల్లుల పేరులో మార్పు, స్తంభాల మార్పు, లూజ్ లైన్స్ వంటి సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించాలన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. వినియోగదారుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నప్పుడు వారికి నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత సంస్థపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు రమేష్, చరణ్ దాస్, ఎస్ఈ మధుసూదన్ రావు, ఎస్ఏఓ సంజీవ రావు, డిఈ బిక్షపతి, ఏడిఈ రాజు, ఏఈలు రవళి, నిఖిల్, తరుణ్, సబ్ ఇంజనీర్స్ కీర్తన, ముజఫర్, సురేష్, దయాకర్ పాల్గొన్నారు.



ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ఇందిరా మహిళాశక్తి లబ్ధిదారులు ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మదర్ యూనిట్, పెరటి కోళ్ల పెంపకంపై లబ్ధిదారులకు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం జిల్లాలో 9మదర్ యూనిట్లను, ఒకొక్క యూనిట్ విలువ రూ.2.91 లక్షలు, పెరటి కోళ్ల యూనిట్లు 1125, యూనిట్ విలువ రూ.15వేలు ఎంపిక చేసినట్లు తెలిపారు. లబ్ధి పొందిన మహిళా సంఘాలు వంద శాతం ప్రగతి సాధించాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో ములుగు జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బాలస్వామి, జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య, ఏపిఎంలు, సిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



బస్తీ దవాఖానా ఏర్పాటు, మిషన్ భగీరథ నీటి సరఫరాపై సమీక్షా

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో బస్తీ దవాఖానా ఏర్పాటు, మిషన్ భగీరథ మంచినీటి సరఫరాపై మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ సమీక్షా చేశారు. శనివారం కార్యాలయంలో బాంజీపేట కమిషనర్ జోనా, వైద్యాధికారి, బస్తీ దవాఖానా వైద్యులతో బస్తీ దవాఖానా ఏర్పాటుపై చర్చించారు. పట్టణంలోని వల్లభ్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తొలత ఏర్పాటు చేయడానికి సంకల్పించి రూ.13లక్షల నిధులను కూడా మంజూరు చేశామని అక్కడ అనంకూలమైనా పరిస్థితులు ఎదురైనందున అంగడీ గ్రౌండ్‌లోని మూతపడిన పాఠశాలలో ఏర్పాటు సాధ్యసాధ్యాలపై అధికారులతో చర్చించామని తెలిపారు. జిల్లా విద్యాధికారి అనుమతి నిరాకరించడం వల్ల పట్టణంలోని శివాంజనేయ టెంపుల్ పక్కన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది క్వార్టర్‌లో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయడానికి సముచితంగా ఉంటుందని భావించామని తెలిపారు. సివిల్ ఆసుపత్రి ప్రస్తుతం సర్వాపురంలోని జనరల్ ఆసుపత్రికి తరలిపోతున్నందున పట్టణ ప్రజలకు అందుబాట్లో బస్తీ దవాఖానా సేవలు ఉపయోగపడుతాయన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వైద్య సేవలు అందుబాట్లోకి తీసుకొస్తామన్నారు. తదుపరి కమిషనర్ జోనా, ఏఈ కే.రాజేష్, మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా ఇన్‌చార్జి లింగుస్వామి, గ్రిడ్ ఏఈ.సంపత్, సిబ్బందితో మంచినీటి సరఫరాపై సమీక్షించారు. మేయిన్ పైప్‌లైన్ నుంచి అంతర్గత పైప్‌లైన్ నుంచి నీటి సరఫరా సక్రమంగా కాకపోవడానికి కారణాలను అడిగి తెల్సుకున్నారు. తక్షణమే లీకేజీ ప్రాంతాలను గుర్తించి మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, కొత్త పైప్‌లైన్ ద్వారా భగీరథ నీరు సరఫరా అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో వర్క్ ఇన్స్‌పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు రాంసింగ్ తండా, హరియనాయక్ తండా అంగన్‌వాడీ కేంద్రాలలో చిరు ధాన్యాల సంవత్సరం-పోషక పక్షం కార్యక్రమాన్ని అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు సరిత, స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, పిల్లలకు, తల్లులకు చిరు ధాన్యాలు, పోషక విలువలు వాటి ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేరాలు, ఏఎన్ఎం రాణి, అంగన్‌వాడి ఆయాలు జ్యోతి, ఆగమ్మ, ఆశ వర్కర్లు రేణుక, భద్రమ్మ, చీనమ్మ, తల్లులు అనిత, మమత, అశ్విని, కల్పన, బాలికలు లలిత, అఖిల, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

28న జాతీయ లోక్‌అదాలత్

నవతెలంగాణ-ములుగు

ఈ నెల 28 న ములుగు జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్వీపి సూర్య తెలిపారు. శనివారం పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య చంద్రకళ మాట్లాడుతూ 28న ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు,ఎక్సైజ్ అధికారులు సహకరించాలని సూచించారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలిపారు. కార్యకమంలో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, టి కన్నయ్యలాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, డి. రామ మోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ములుగు దివాకర టిఎస్, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, శబరిష్, ఆర్డీఓ సత్య పాల్‌రెడ్డి, ఎస్డిపిఓ ఎస్ రవీందర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



గిరిజన మహిళ అత్యాచారానికి నిరసనగా రాస్తారోకో

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ఆదివాసి మహిళపై అత్యాచారం, హత్యకు పాల్పడిన షేక్‌ముకుందంను ఉరితీయాలంటూ శనివారం తుడు దెబ్బ నాయకులు ఐటిడిఏ ముందు జాతీయ రహదారిపై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు పోడెం బాబు, ఆలం కిషోర్, కొర్నవెల్లి గణేష్ మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళపై షేక్ ముకుంద అత్యాచారం చేసి ఆపై హత్య చేశారన్నారు. రాష్ట్ర గవర్నర్ చొరవ తీసుకొని అతన్ని ఫాస్ట్ ట్రాక్ ద్వారా విచారణ జరిపించి అతనికి ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ రాస్తారోకోలో తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకులు పులుసే బాలకష్ణ పోడెం బాబు, ఆలం కిషోర్, వట్టం జనార్ధన్, విద్యార్థి సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.



తాడ్వాయి : కొమరం భీం జిల్లా జైలు మండలంలో ఆదివాసి మహిళపై జరిగిన అత్యాచార యతనం, అత్యాయత్నంపై న్యాయం జరిగే వరకూ దశలవారీగా ఉద్యమిస్తామని తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో కిరాణం షాపులు, విద్యాసంస్థలు అన్ని రకాల వ్యాపార వాణిజ్య సంస్థలు పూర్తిగా సంఘీభావం ప్రకటించి, బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎస్సైకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నెబెల్లి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు, తుడుందెబ్బ నాయకులు వజ్జ నవీన్, తాటి సురేష్, మహేష్, ప్రదీప్, ఉదయ్, సూర్యచంద్ర, సాయిరాం, ఇరుప జగన్, శ్రీధర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

నవతెలంగాణ-తాడ్వాయి

అక్రమంగా తరలిస్తున్న విలువైన టేకు (దుంగలను) కలపను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశెల ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి టేకు దుంగలను బొలోరో వాహనంలో లోడుతో వస్తున్నట్లు తెలిసిన సమాచారం మేరకు ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య ఆధ్వర్యంలో సెక్షన్ ఆఫీసర్లు ముని, సందీప్, బీట్ ఆఫీసర్లు కుడుముల బక్కయ్య, విజయ్, బాలిన రవి అనే కలప స్మగ్లర్‌ను పట్టుకున్నారు.వాటి విలువ రూ.2లక్షల30వేలు ఉంటుందని తెలిపారు. దుంగలను బొలెరో వాహనంతో సహా రేంజ్ ఆఫీస్‌కు తరలించారు.



అక్రమంగా నిల్వ చేసిన టేకు కలప స్వాధీనం

నవతెలంగాణ- ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మండల కేంద్రంలోని గోదావరి కరకట్ట వెంట అక్రమంగా నిల్వ చేసి ఉన్న టేకు దుంగలను అటవీశాఖ అధికారులు శనివారం స్వాధీనం చేసుకొని రేంజ్ కార్యాలయానికి తర లించారు. అటవీశాఖ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ విలేకరులతో మాట్లాడుతూ ఓడవాడ వెంట ఉన్న కరకట్టకు సమీపంలో అక్రమంగా టేకు దుంగలు ఉన్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టామన్నారు. అక్కడ 12టేకు దుంగలు లభించడంతో వాటిని ట్రాక్టర్ ద్వారా రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. వాటి విలువ రూ.3లక్షలు ఉంటుందన్నారు. అయితే ఆ కలప ఎవరిది అనేదానిపై విచారణ చేపడుతున్నామన్నారు. సంబంధిత వ్యక్తుల కోసం వెతుకుతున్నట్లు తెలిపారు.



ప్రపంచ దేశాల్లో అతిపెద్ద శక్తిగా భారత్

- ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో వేగంగా అభివృద్ధి

- హనుమకొండ జిల్లా పర్యటనలో కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, ఫిషరీస్, మైనారిటీ వ్యవహారాల సహాయ మంత్రి జార్జ్ కురియన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ దేశాలలో అతిపెద్ద శక్తిగా భారత్ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో వేగంగా అభివద్ధి చెందుతుందనికేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, ఫిషరీస్, మైనారిటీ వ్యవహారాల సహాయ మంత్రి జార్జ్ కురియన్ అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లాలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీజేపీ మెంబర్ షిప్ డ్రైవ్ నడుస్తుందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 50లక్షల మెంబర్ షిప్ చేయడం లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, అరూరి రమేష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర నాయకులు డా. పేసరు విజయచందర్ రెడ్డి, గుజ్జ సత్యనారయణ రావు, డా.పగడాల కాళిప్రసాద్, పులి సర్‌ోత్తంరెడ్డి, చందుపట్ల రాజారెడ్డి, జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జి గుండాగోని భరత్‌గౌడ్, జిల్లా నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, కొండి జితేందర్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, గురిజల శ్రీరాంరెడ్డి, శ్రీనివాస్, అర్చన మధుసుధన్‌రావు, సత్యనారయణ, సంద్ర మధు, చాంద్‌పాషా పాల్గొన్నారు.



ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్



నవతెలంగాణ-నయీంనగర్

హైదరాబాద్‌లో ఈనెల 23న జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ కోరారు. శనివారం హనుమకొండ రాంనగర్‌లోని సంఘం జిల్లాకార్యాలయంలో దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23న సంక్షేమ భవన్ ముందు హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పెరిగిన ధరలతో విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న స్లాబ్స్‌పెచ్చులు ఊడి నిద్రిస్తున్న విద్యార్థులకు ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొన్నాయని, హాస్టల్లో కనీస మౌలిక సదుపాయాలైన మంచినీరు, మరుగుదొడ్లు, పడకగదులు సరిగలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో కిటికీలకు, తలుపులు, దోమతెరలు లేకపోవడం వల్ల దోమలు కుట్టి విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని, ఇప్పటికే చాలా హాస్టళ్లకు సొంత భవనాలు లేవని అద్దె భవనాల్లో ఇరికిరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నా కార్యక్రమాన్ని విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఇస్లావత్ రవీందర్, గుర్రం రాజు , రేణిగుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

జాతిని జాగృతం చేసిన హిందీభాషా

- కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సంజీవ్



నవతెలంగాణ-నయీంనగర్

జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీభాష ఆనాడు దోహదపడిందని కాకతీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ సంజీవ్ అన్నారు. వడ్డేపల్లి పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ హిందీ భాషా దినోత్సవానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ సంజీవ్ మాట్లాడుతూ భారత జాతీయోద్యమం లో అఖిలభారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీభాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ రోజున హిందీ భాషా దినోత్సవమును జరుపుకుంటారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని, విభాగాధిపతులు డాక్టర్ వి.మమత, మధు, రాజేశ్వరి, అధ్యాపకులు డాక్టర్ ఆర్.లక్ష్మీకాంతం, రామా రత్నమాల, డాక్టర్ సునీత, జి.అనితాకుమారి, బోధనేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ ఎంబీఏ విభాగం పరిసర ప్రాంతాలలో ఎన్‌సిసి ఎయిర్ వింగ్ విద్యార్థుల చేత చెత్తచెదారం, అతరాబుచెట్లను తొలగించినట్లు ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి తెలిపారు. విద్యార్థులలో సామాజిక సేవ దృక్పథాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సురేష్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ రమేష్, ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

నవతెలంగాణ-శాయంపేట

పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అన్న వసంత అన్నారు. మండలంలోని పెద్దకొడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించగా వారి అభిప్రాయలను వ్యక్తం చేశారు.

పాఠశాలలో ప్రాంగణంలో కొండచిలువ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోకి కొండచిలువ రావడంతో హెచ్‌ఎం ఎం.సురేందర్ శనివారం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీనిపై స్పందించిన అటవీ క్షేత్రాధికా పి.బిక్షపతి ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య గ్రామస్తులు శివప్రసాద్, బోయ రాజు సహాయంతో 8 అడుగుల పొడుగు, 20 కిలోల బరువు ఉన్న రాక్ పైథాన్‌ను కాట్రపల్లి అడవి ప్రాంతంలో వదిలివేశారు

ఆవిష్కరణలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-సుబేదారి

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఇండీజీనస్ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని హనుమకొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం ఘనంగా నిర్వహించినట్లు హెచ్‌ఎం శోభారాణి తెలిపారు. శనివారం హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆవిష్కరణ లు, పరిశోధన వివరాలను చక్కగా వివరించారని వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పోస్టర్ మేకింగ్ అంశాలలో పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు, జిల్లా సైన్స్‌సెంటర్ నుండి రాజయ్య, రామునాయక్ తదితరులు హాజరై విద్యార్థుల ఆవిష్కరణలను ప్రశంసించారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలోని శ్రీహర్ష హైస్కూల్ విద్యార్థినికి డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బానోతు హర్షినికి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, స్కూల్ డైరెక్టర్ వెంకట రాజు, ప్రిన్సిపాల్ ఏ శ్రీధర్, ఆడెపు రవి విద్యార్థులు పాల్గొన్నారు.

పోషక ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహన



నవతెలంగాణ-దామెర

జాతీయ పోషణమాసంలో భాగంగా మండలంలోని పులుకుర్తిలో పోషక ఆహారం ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి, ఏసిడిపిఓ భాగ్యలక్ష్మి హాజరై స్వాతి మాట్లాడుతూ మహిళలు గర్భిణీ అయినప్పటి నుండి పిల్లలు రెండేళ్ల వయసు వచ్చే వరకు తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఆహారంలో చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు తీసుకో వటం రక్తహీనత, పోషకహార లోపం లేకుండా చూసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ సూపర్‌వైజర్ అశోక్‌బాబు, సెక్టార్ సూపర్‌వైజర్ జంగం రాణి, అంగన్వాడీ టీచర్‌లు సరళ, ఉదయ, జయ, రేణుక, సంధ్య ఆశా కార్యకర్తలు 50 మంది తల్లులు పాల్గొన్నారు.

28న జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ-వేలేరు

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాలలో ఈనెల 28న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ వేలేరు ఎస్సై ఏ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తత ప్రచారం చేస్తున్నారు.ఈ ప్రచారంలో కక్షిదారులు పరిష్కరించదగ్గ కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని సోషల్ మీడియా వేదికగా ఎస్ఐ కోరారు.

జాతీయ లోక్ అదాలత్‌కు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-నయీంనగర్

ఈనెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు ఏర్పాట్లు పూర్తి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీవీ.నిర్మలా గీతాంబ, హనుమకొండ ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవిలు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్‌ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టుల్లో నర్సంపేట, పర్కాల మండల కోర్టుల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రి-లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా సూచించారు.

మత్స్యకారులకు వృత్తిరక్షణ కల్పించాలి

- టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్



నవతెలంగాణ-నయీంనగర్

వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని గొడుగు వెంకట్ కోరారు. మత్స్యకారులకు వృత్తిరక్షణ కల్పించాలని చెరువులు,కుంటలు కబ్జాలు కాలుష్యం నుండి కాపాడాలని ఈ నెల 25న ఇబ్రహీంపట్నంలో జరిగే మత్స్యకారుల రాష్ట్ర సదస్సు గోడ పత్రికను శనివారం రామ్‌నగర్‌లోని టీఎంకేఎంకేఎస్ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు అన్ని సొసైటీలు లక్షల రూపాయలతో చేప పిల్లలను జలవనరులలో వదిలారని ఈ మధ్యన వచ్చిన భారీ వర్షాలకు మత్స్యసంపద అంతా కొట్టుకుపోవడం వల్ల మత్స్యకారులు కోట్ల రూపాయలు నష్టపోయారన్నారు.కాబట్టి ఉచిత చేపపిల్లలు కాకుండా నేరుగా మత్స్య సొసైటీ బ్యాంక్ ఖాతాలలో నగదు జమ చేయాలని కోరారు. రాష్ట్రంలో నేటికీ వందలాది మంది మత్స్యకారులు వృత్తి ప్రమాదంలో మృతిచెందారని రాష్ట్ర ప్రభుత్వం అందించే బీమా మొత్తం అందక ఆ కుటుంబాలు పూటగడక దుర్భర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్/ఎక్స్‌గ్రేషియో బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి, సహజంగా మరణించిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, చనిపోయిన వెంటనే మట్టి ఖర్చులకు రూ.1 లక్ష అందచేసి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల కాలుష్యం విష పదార్థాలు కలిసిన నీటిని చెరువులు కుంటల్లోకి వదలడం వల్ల అందులో ఉన్న మత్స్య సంపద చనిపోయి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాంటి వాటికి ఇన్సూరెన్స్ చేయాలని లేదా నష్టపరిహారం కట్టించాలన్నారు. 50 సంవత్సరాలు వయసు నిండిన మత్స్యకారులకు వద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని గొడుగు వెంకట్ కోరారు. తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం టీఎంకేఎంకేఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న 11:30 గంటలకు ఇబ్రహీంపట్నంలో మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు జిల్లా నుండి మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జె.దుర్గయ్య, పిట్టల రవి, బి.సదానందం, ఎ.కవిత, మత్స్య కారులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

- విద్యార్థులకు శుద్ధమైన నీటిని అందించాలి
- అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ టీ.మదన్‌మోహన్‌రావు



నవతెలంగాణ-శాయంపేట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాధులు దరిచేరవని అడిషనల్ డిఎంఅండ్ హెచ్‌ఓ టి.మదన్ మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలను శనివారం ఆయన సందర్శించి పాఠశాల ప్రాంగణాన్ని, వంట గదిని, బోజనశాలను, తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల ఏఎన్‌ఎం, ఉపాధ్యాయులతో మాట్లాడి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జ్వరాల సీజన్ విజంభిస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బందిచే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థుల నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్ నుండి నీటి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల బారిన విద్యార్థులు పడకుండా ముందస్తుగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, గురుకుల పాఠశాలలలో శానిటేషన్ పనులు చేయించాలని, నీటిని క్లోరినేషన్ చేయాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎం జె బి పి లో ప్రాంగణం పరిశుభ్రంగా ఉందని, విద్యార్థులకు ఆర్‌ఓఆర్ వాటర్ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రేవతి, పిహెచ్‌సీ డాక్టర్ సాయికృష్ణ, సబ్ సెంటర్ వైద్యులు, వైద్య సిబ్బంది చలపతి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు గేదే దూడలు మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని నీరు కుళ్ళ గ్రామంలో శుక్రవారం రాత్రి ఉరుములతో మెరుపు లతో కూడిన భారీ వర్షంలో పడిన పిడుగు పాటుకు రెండు గేదె దూడలు చనిపోయిన సంఘటన మండలం నీరు కుళ్ళ లో జరిగింది. దళిత నిరుపేద పశువుల కాపరి తుప్పరి కట్ట స్వామి చెందిన దూడలను కొట్టెంలో కట్టాడు శుక్రవారం రాత్రి పిడుగుపాటుకు రెండు గేదె దూడలు అక్కడికక్కడే మతి చెందాయి.ఈ విషయం తెలుసుకున్న గ్రామ పశు వైద్యాధికారి, ఆర్ఐ రవీందర్‌రావులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. నివేదికను జిల్లా అధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం తనకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కట్ట స్వామి అధికారులను వేడుకున్నారు.

ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-పరకాల

పరకాల మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ గురుకుల, కేజీ విబి ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈనెల 25, 26 తేదీలలో మండల స్థాయిలో క్రీడ పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రమాదేవి శనివారం తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈనెల 25న నిర్వహించబడే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో 14ఏళ్ల బాలబాలికలకు పరకాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు, అదేవిధంగా ఈనెల 26న 17 ఏళ్ల బాలబాలికలకు క్రీడలను ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు ఆసక్తి కలిగిన విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఆయా పాఠశాలల పీడీ, పీఈటీ ఉపాధ్యాయులు విద్యార్థుల డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ జిరాక్స్ కార్డు లను అందజేస్తూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా చూడాలని తెలిపారు.

శాస్త్ర సాంకేతికరంగాల వైపు అడుగులు వేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగాల వైపు అడుగులు వేయాలని కిట్స్ (డబ్ల్యూ) కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి అన్నారు.శనివారం కిట్స్ కళాశాలలోఇన్నోవేటివ్ ఎలక్ట్రానిక్ టూల్స్, డెవలప్ మెంట్ బోర్డ్ లపై రెండు రోజుల ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా కార్యక్రమం రిసోర్స్ పర్సన్, హైదరాబాద్ లోని సీఎస్ఆర్ ఎలక్ట్రానాలజీస్ వ్యవస్థాపకుడు, సీఎస్ఆర్ శివారెడ్డి మాట్లాడుతూ ఈ రెండు రోజుల కార్యక్రమంలో విద్యార్థులు ఎలక్ట్రానిక్ టూల్స్, డెవలప్ మెంట్‌బోర్డ్‌లను ఉపయోగించి సమాజంలోని వాస్తవ ప్రపంచ సమస్యలకు నమూనాలను రూపొందించడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంకా అతను ఇలాంటి స్కిల్లింగ్ ప్రోగ్రామ్ విద్యావేత్తలు పరిశ్రమల మధ్య వారధిని నిర్మిస్తుందని కూడా పేర్కొన్నారు. భారతదేశంలో మొబైల్‌ల తయారీ ద్వారా అభివృద్ధి చెందబోతున్న ఎలక్ట్రానిక్ పరిశ్రమ ప్రాథమిక భావనలపై తనఅంతర్‌దృష్టిని వ్యక్తం చేశారు. మెషిన్ టు మెషిన్ కమ్యూ నికేషన్ వంటి భవిష్యత్ ఎలక్ట్రాని క్‌ల గురించి కూడా తెలియజేశారు. మానవ జోక్యం, పరిశ్రమ 5శాతంలో భాగంగా వినూత్న ప్రాజెక్టులపై పని చేయాలని, హ్యాకథాన్‌లలో పాల్గొనాలని, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్‌లకు ఉత్తమమైన ఫిట్ ప్రొఫైల్‌ను రూపొందించాలని ఆయన విద్యార్థుల ను ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్యసభ సభ్యులు, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ సతీష్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ స్క్వేర్ ఆర్ఈ హెడ్ ప్రొఫెసర్, డాక్టర్ కె.రాజ నరేందర్‌రెడ్డి, ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్, ఫాకల్టీ ఇంచార్జి డాక్టర్ రాజు రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్‌ఓ డి.ప్రభాకరా చారి, అకడమిక్ కో-ఆర్డినేటర్, ఇంచార్జి హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇసిఇ,అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ రాముడు, అన్ని హెచ్‌డిలు, అందరు డీన్లు, సెయిల్ విద్యార్థి ప్రతినిధులు,కిట్స్ కళాశాల ఇసిఐ, ఇసిఇ విభాగాలకు చెందిన 35 మంది షార్ట్‌లిస్ట్ చేసిన విద్యార్థులుచురుకుగా వరుస టెక్నికల్ సెషన్‌లకు హాజరయ్యారు.

పండ్ల మొక్కల పెంపకంపై రైతులు దృష్టి సారించాలి

- జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు



నవతెలంగాణ-ఆత్మకూరు

రైతులు పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కామారంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివద్ధి అధికారి శ్రీనివాస రావు పాల్గొన్నారు. స్వచ్ఛతా హి సేవలో శనివారం నిర్వహించే క్లోరినేషన్, గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న పిచ్చి మొక్కల తొలగింపులో పాల్గొని అనంతరం ఉపాధి హామీ లో ఈ సంవత్సరం చేపట్టిన మునగ, మామిడి మొక్కలు పెంచుతున్న తీరును పొలాల వద్దకు వెళ్లి పరిశీలించి రైతులకు పలు సూచనలను చేశారు. అందరు రైతులు కూడా పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని దీని వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. తదుపరి మొక్కలు నాటి గ్రామంలో ఉన్న నర్సరీ, ఇతర ప్లాంటేషన్ లను సందర్శించి సంతప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి , ఏపీవో రాజిరెడ్డి, ఈసీ లు శ్రీధర్, రాము, కామారం పంచాయతీ కార్యదర్శి లావణ్య, టిఏ శ్రీధర్, ఎఫ్ఎ సుధాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ హఫీజ్ అన్నారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కోతులనడుమ శాఖ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి బస్టాండ్ కూడలి వద్ద రోడ్ షో నిర్వహించారు. తమ బ్యాంక్ కల్పిస్తున్న ఋణసదుపాయాలు, డిపాసిట్ సేవలు, ఇన్సూరెన్సు సేవలు గురించి వివరించారు. తమ బ్యాంక్ తక్కువ వడ్డీకి ముద్ర లోన్స్ పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, గృహ రుణాలు, వాహన రుణాలు, బిజినెస్ లోన్స్, విద్యా రుణాలు అందచేస్తున్నామని, డిపాసిట్స్ మీద అధిక వడ్డీ తమ బ్యాంక్ అందజేస్తున్నామని తెలిపారు. తమ బ్యాంక్ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సేవలను, పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై ఇన్సూరెన్సు సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలా బోతారం బ్రాంచ్ మేనేజర్ పద్మ, ఎంహెచ్ జమ్మికుంట మేనేజర్ రాము తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ






నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉవ్వెత్తున ఎగిసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్‌బాపూజీ అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్రసాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడని, ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనక రాజు, సదాంత్, కోటేశ్వర్‌రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, నాయకులు నయీమోద్దీన్, సుంచు కృష్ణ, పరుశురాములు, విజయ్, రాజు, శ్రీధర్ రావు, జానకి రాములు, మహమూద్, కిట్టు, ప్రణయ్, మహేష్, రఘు, పావుశెట్టి శ్రీధర్, రజినీకాంత్, కుమారస్వామి, బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి నివాళి

తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. స్వరాష్ట్రం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆయన త్యాగనిరతి తొలి, మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన పాత్ర మరవలేనిదని అయన సేవలను కొనియాడారు. మాజీ కార్పొరేటర్లు ఎ.నాగరాజు ,రావుల సదానందం, నెక్కొండ కిషన్, సీనియర్ నాయకులు దేవన విష్ణువర్ధన్‌రెడ్డి, కొలిపాక సతీష్, షేక్‌అమర్, మండల సమ్మయ్య,, బంక సంపత్ , నాయిని లక్ష్మా రెడ్డి, తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డి, జాఫర్, సింగారపు రవి ప్రసాద్,వల్లాపు రమేష్, తడక సుమన్ గౌడ్,,బోనగని యాదగిరి గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తొలిదశ తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని తృణపాయంగా వదిలివేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆయనను విస్మరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి ఆయన పేరు పెట్టడం అభినందనీయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిందం రవి, ప్రపంచ రెడ్డి, బాసాని రవి, రాజు, కట్టయ్య, మార్కండేయ, రాము పాల్గొన్నారు.

పద్మశాలీ యువసేన ఆధ్వర్యంలో

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనివాస్, వంగరి సాంబయ్య కందగట్ల సంతోష్, మార్త సుమన్, నామాని భద్రయ్య, సామల రమేష్, కొండబత్తుల తరుణ్, రంజిత్, రవి, మార్కండేయ, రాజు, అశోక్ పాల్గొన్నారు.

నడికూడ : పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా మండల పద్మశాలి సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాషికంటి రమేష్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కడారిసమ్మయ్య, గుండా సత్యనారా యణ, గాదె వెంకటస్వామి, గడ్డం సర్వేశం రాచర్ల శ్రీనివాస్, అడికిచర్ల అశోక్, కళ్యాణపు ముక్తిలింగం పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో మండల పద్మశాలి భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని మండల పద్మశాలి అధ్యక్షులు వెల్దే వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమ నాయకుడు తెలంగాణే శ్వాసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి 90 ఏళ్ల వయసులో జంతర్‌మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది అని అలాంటి వారి ఆశయాల అనుగుణంగా ప్రజలందరు చైతన్య పరచాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇరసడ్ల సదానందం, మండల ఉపాధ్యక్షులు బలబద్ర కిషోర్,పావని రవీందర్,మండల కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్, ఆత్మకూరు గ్రామ పద్మశాలి అధ్యక్షులు వడ్డేపల్లి వేణు, గ్రామ ప్రధాన కార్యదర్శి మార్త కేదారి, పద్మశాలి యూత్ అధ్యక్షులు మార్త రంజిత్ కుమార్, వెల్దే లక్ష్మణమూర్తి, కొంపల్లి రవి, చిమ్మని బిక్షపతి,చిమ్మని బిక్షపతి,వెల్దే సదానందం,జాగిలపు శ్రవణ్ కుమార్,వెల్దే సుదర్శన్,మాచర్ల రవితేజ,మాచర్ల సదానందం, వంగరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సుదీర్ఘ పోరాట ఫలితమే లాభాల వాటా

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సీఐటీయూ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్ :

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సుదీర్ఘ పోరాట ఫలితమే యాజమాన్యం లాభాలలో రూ.5000 ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగిందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి. మధులు అన్నారు. సింగరేణి సాధించిన లాభాలతో, ఉత్పత్తి, ఉత్పత్తేతర పనులలో కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనితో పర్మినెంట్ కార్మికులకు ప్రకటించిన దానితో పోల్చుకున్నప్పుడు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ రూ.5000 చాలా తక్కువ అని అన్నారు. కనీసం రూ.25000 లేదా బోనస్ చట్టం ప్రకారం 20 శాతం అయినా ప్రకటించి వుంటే బాగుండేదన్నారు. దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు ఒక హక్కును సాధించుకోగలిగారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ.5000 కైనా సింగరేణి యాజమాన్యం అటెండెన్స్(మస్టర్లతో)తో సహా ఎటువంటి షరతులు పెట్టకుండా సింగరేణిలోని సివిక్, సివిల్, ఎస్ అండ్ పిసి, బెల్ట్ క్లీనింగ్, హౌస్ కీపింగ్, సెల్ పీకింగ్, వర్క్ షాప్స్, ఎక్స్ ప్లోరేషన్, స్టోర్స్ అండర్ గ్రౌండ్, ఓసిలు, ఓబీలు, ఫారెస్ట్, నర్సరీలు కన్వేయన్స్ డ్రైవర్స్, రైల్వే సైడింగ్, హాస్పిటల్స్, కార్యాలయాలు, కోల్ ట్రాన్స్ పోర్ట్‌తో సహా తదితర అన్ని విభాగాలలో పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి , ఉప ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా రూ.25000 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5 వేల రూపాయల బోనస్ చెల్లించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సీకే ఎస్)- సీఐటీయూ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు సింగరేణి సి. అండ్ సీఎండి, డైరెక్టర్లకు ఇతర అధికారులకు, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులకు, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ తరపున దన్యవాదాలు తెలియజేశారు.

జర్నలిస్టులు సభ్యత్వం నమోదుచేసుకోవాలి

టీయుడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యత్వాన్ని తీసు కోవాలని జయశంకర్ భూపా లపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ లో సోమవారం ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉన్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. జిల్లావ్యాప్తంగా మండలానికి ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతామని. జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలను ఇప్పించడం కోసం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ, కార్యదర్శి రామ్‌నారాయణలు ఎంతో కృషి చేసి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ద్వారా జర్నలిస్టులకు త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా తీపి వార్తని అందించబోతున్నారని తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ తోపాటు హెల్త్‌కార్డులను ఇవ్వబోతున్నారని తెలిపారు. దిగజారిన మీడియా విలువలను కాపాడటం కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసి, జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గంతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అతి త్వరలో హైదరాబాద్‌లో జరిగే జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళనానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో జర్నలిస్టులు హాజరుకావాలని, నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతూ జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురాబోతున్న టీయూడబ్ల్యూజే(ఐజేయూ)లో జిల్లాలో పనిచేస్తున్న ఎక్కువ మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకొని యూనియన్ అభివృద్ధికి సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్ సామంతుల శ్యామ్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, టెమ్జు అధ్యక్షుడు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ను బదనాం చేయొద్దు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాకులు తక్కళ్లపల్లి రాజు


నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఇసుక అక్రమ దందా చేసే వారు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేరు వాడుకొని అయనను బదనం చేయద్దని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్ళపల్లి రాజు అధికారులను కోరారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కొంతమంది వ్యక్తులు ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడి అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరు వాడుకుంటూ ఆయనకు చెడ్డ పేరు తీసుకురావడానికి కొందరు వ్యక్తులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకొని, ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులు ప్రజలపై ఉందన్నారు. వాగుల సమీపంలో గల ప్రజలకు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే ఇసుక పర్మిషన్ ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించినట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యేను బదనాం చేయాలనే సంకల్పంతో ముఠాగా ఏర్పాటు చేసుకుని రేయింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ఇసుక అక్రమ దందా చేసే వారి పై చర్యలు తీసుకునేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

స్కిల్స్ నేర్చుకోండి.. భవిష్యత్తును మార్చుకోండి..

భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్:



సమాజంలో ప్రతిఒక్కరు కూడా స్కిల్స్ నేర్చుకోవాలని, భవిష్యత్తును మార్చుకోవాలని ఇంపాక్ట్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఉద్దేశించి భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ నరేష్‌కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శని , ఆదివారాలు రెండు రోజుల పాటు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ భూపాల పల్లి ఏరియా ఇన్‌ఛార్జ పెద్ది పృథ్వీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంపాక్ట్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నిన్ను నువ్వు నమ్ముకో నీ జీవితం మారుతుంది , ఇతరుల మాటలు, అపోహలు నమ్మకు అనే మాటను తన జీవితంలో తన స్నేహితుని ద్వారా విని మోటివేట్ అయి పోలీస్ శాఖలో సీఐ స్థాయిలో ఉన్నానని సగర్వంగా తెలిపారు. ఇంపాక్ట్ సేవలందిపుచ్చుకొని యువత, నిరుద్యోగులు జీవితాలను ఉన్నతంగా మలుచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు పెద్ది పృథ్వి మాట్లాడుతూ ప్రపంచంలో ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించే ఏకైక సంస్థ ఇంపాక్ట్ ఫౌండేషన్ మాత్రమేనని, ప్రతి ఒక్కరూ తమ మాటల ద్వారా ఇతరులను మోటివేట్ చేసే గొప్ప నైపుణ్య దానం ఇంపాక్ట్ ఫౌండేషన్ చేస్తుందని వివరించారు. నైపుణ్యాలు మెరుగుపరచుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ తాము ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదుగుతారని, అది ఎంతోమంది ఈశిక్షణ పొందిన అనంతరం తమ జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందని వివరించారు. తదుపరి జరగబోయే శిక్షణ శిబిరానికి తమ పేర్లను 9396782088 నెంబర్‌కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు చెల్లోజు శ్రీనివాస్, సునీల్ కుమార్ గాజుల, రీజియన్ ఇన్‌ఛార్జ్ కూతాడి తిరుపతి, ట్రైనర్లు జయంత్ కుమార్, నీలం శంకర్, గూడూరు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటివద్దకే సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్



రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి ఆదేశాలతో శనివారం మంత్రి సహచరుడు ఆకుల చంద్రశేఖర్ మంథని నియోజక వర్గంలోని కాటారం మండలానికి చెందిన 25 మందికి, మలహర్‌రావు మండలానికి చెందిన 20మంది, మహదేవ్‌పూర్ మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు కళ్యాలక్ష్మి చెక్కులు, ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అంద జేశారు. మండలంలోని మల్లారం, తాడిచెర్ల, ఇప్పలపల్లి, కుంభంపల్లి, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, కొండంపేట, వల్లెం కుంట, రుద్రారం, కాటారం మండలంలోని బయ్యారం, మేడిపల్లి, కాటారం, గారేపల్లి, చిదనపల్లి, ఆదివారంపేట, ప్రతా పగిరి, ధన్వాడ, సుందరాజిపేట, దేవరంపల్లి, రేగులగూడెం, దామెర కుంట, మాహదేవ్‌పూర్ మండలంలోని మహ దేవ్‌పూర్, రావల్లికోట, సూరారం, బొమ్మపూర్, అన్నారం, పలుగుల, కాళేశ్వరంకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కన్వేయర్ కేటీపీపీ పరిశ్రమకు బొగ్గు రవాణాకు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు భూసేకరణ, దుబ్బపల్లి గ్రామానికి ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ, కేటీపీపీ భూముల సరిహద్దులు ఏర్పాటు, తాడిచర్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితర అంశాలపై జెన్కో, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిచర్ల నుండి ఘనపురం మండలంలోని చెల్పూరులోని కేటీపీపీకి కన్వేయర్ బెల్ట్ ఏర్పాటుకు 17 కిలోమీటర్లకు 133 ఎకరాల భూమి సేకరణ చేయాల్సి ఉండగా సుమారు 14 కిలోమీటర్లు భూసేకరణ జరిగిందని తెలిపారు.



భూనిర్వాసితులకు పరిహారం అందించామని మిగిలిన 3.5 కిలోమీటర్ల వరకు భూసేకరణను వేగవంతం చేసేందుకు సిపల్లి, కొంపల్లి గ్రామాల మీదుగా కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున నిర్వాసితులతో మాట్లాడి భూసేకరణ జరపాలని తెలిపారు. కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నుండి కేటీపీపీ వరకు ఏర్పాటు చేయబోయే మరొక కన్వేయర్ బెల్ట్ కోసం సేకరించిన భూమి ఆక్రమణ కాకుండా సర్వే నిర్వహించి భూములకు సరిహద్దులను ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెన్స్ అసైన్డ్ భూములకు ఎంజాయ్‌మెంట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేటీపీపీ నిర్మాణంలో భూములు కోల్పోయిన దుబ్బపల్లి గ్రామాన్ని ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ కింద తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ కింద తాడిచర్ల భూ నిర్వాసితులకు ఇంటిస్థలాలు అందించడానికి చర్యలు చేపట్టాలని, కాపురం గ్రామం వద్ద అబాది-భూమి 6.31 ఎకరాలు కోసం అవార్డు చేయాలని తెలిపారు. ఈసమావేశంలో ఆర్డీవో మంగీలాల్, కేటీపీపీ సీఈ సిద్దయ్య, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాసం కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేయాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

పోషణ మాసం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాల్‌లో సిడిపివోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు హెల్త్ సబ్ సెంటర్ల వైద్యులు, గ్రామీణాభివృద్ధిశాఖ, విద్యాశాఖ అధికారులతో పోషణ మాస కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, బాలింతలు గర్భిణీ స్త్రీలలో పౌష్టికార లోపం తలెత్తకుండా ఉండేందుకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోషణమాసం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో అమలు చేయాలని సరైన పౌష్టికాహారం అందించినప్పుడు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. గ్రామాలలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామాల్లో ప్రతి ఇల్లును పరిశీలించి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని తెలిపారు. వయసుకు తగ్గ బరువు, ఎత్తు కొలతను నిర్వహించి పౌష్టికాహార లోపాలు ఉంటే నాణ్యమైన పౌష్టికాహార అందించాలని తెలిపారు. సరైన బరువు లేకపోవడం, రక్తహీనత, ఇతర వైద్య పరమైన సమస్య ఎదుర్కొంటున్న పిల్లలను, గర్భిణీస్త్రీలను బాలింతలను, ఆయా మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స అందించాలన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులను, గర్భిణీలను, బాలింతలకు సంబంధించిన నివేదికను అందించాలని తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పాఠశాలలో రక్తహీనత, వైద్య పరమైన సమస్యలున్న విద్యార్థులను గుర్తించి వైద్యులకు సమా చారం అందించి వైద్య సేవలు అందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశి ంచారు. చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు సరైన సమయంలో టీకాలు వేయాలని ఐరన్, పోలిక్ యాసిడ్, పౌష్టికాహారం లోపాల వల్ల తలెత్తే సమస్యల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదే శించారు. ఈకార్యక్రమంలో ఎన్‌సీపీఆర్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ జిల్లాలో పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి మెరుగైన పౌష్టికాహారం అంది ంచాలని సూచించారు. బాధ్యత యుతంగా వ్యవహరించి వాస్తవ నివేదికలు అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులు, సిడిపివోలు, సబ్ సెంటర్ల వైద్యులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో మెరుగైన విద్యనందించాలి..

వైద్య కళాశాలను సందర్శించిన కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-గణపురం

వైద్య కళాశాలలో మెరుగైన విద్యనందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈసందర్భంగా అటానమి, మ్యూజియం, మొదటి, రెండవ సంవత్సరం లెక్చరర్స్ గ్యాలరీ, హెచ్ఆర్ రూంలను పరిశీలించి వైద్య కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వైద్య కళాశాల ఉపాధ్యాయులు రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం రామప్పకాలనీలో సింగరేణి అధికారులతో మాట్లాది రెండు బ్లాకులను కేటాయించాలని, జిల్లా ఆస్పత్రి నుండి మెడికల్ కళాశాలకు ప్రయాణించడానికి రెండు బస్సులను ఏర్పాటు చేయాలని, మెడికల్ కళాశాల ఆవరణలో రెండు బోర్ వెల్స్ ఏర్పాటు చేయాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని, వైద్య కళాశాలలో పొరుగుసేవల సిబ్బంది నియామకం కోసం అనుమతి ఇవ్వాలని కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సింగరేణి అధికారులతో మాట్లాడి 100 మంది విద్యార్థులకు వసతి ఉండే విధంగా మూడు బ్లాక్‌లను కేటాయిస్తామని తెలిపారు. రెండో సంవత్సరం విద్యార్థులకు విద్యా బోధన కోసం సెకండ్ లెక్చరర్ హాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామన్నారు. మెడికల్ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య కళాశాల అధ్యాపకులను ఆదేశించారు. అనంతరం నర్సింగ్ కళాశాల ఏర్పాటు కోసం నూతనంగా నిర్మిస్తున్న ఆయుష్ భవనాన్ని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మెడికల్ కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ శశికాంత్, డాక్టర్ వందన, డాక్టర్ రాజేశం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అనాథ బాలలకు అండగా ఉండాలి

<u>బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి</u>

<u>జిల్లాలో బడి మానేసిన పిల్లలు లేకుండా చూడాలి</u>

<u>ఐసీపీఎస్, ఐసీడీఎస్ సమన్వయంతో పని చేయాలి</u>

<u>తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ శోభారాణి</u>

<u>మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష</u>

నవతెలంగాణ-భూపాలపల్లి

అనాథ బాలలకు అండగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ శోభారాణి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో ఐసీడీఎస్, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్, సఖి, డీహెచ్ఈడబ్ల్యూ, పోషన్ అభియాన్ తదితర విభాగాల సిబ్బందితో జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు దామోదర్‌లతో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతంతో కూడుకొని ఉన్నందున జిల్లాలో బాల్య వివాహాలు, బడి మానేసిన బాలలు, లైంగిక వేధింపులకు గురయ్యే



బాలలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున బాలలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మానందరిపై ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో అనాథ బాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించి వారి బంగారు భవిష్యత్ కొరకు సహకరించాలన్నారు. అక్రమ దత్తతలపై ఉక్కు పాదం మోపి కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో బాలల సమస్యలను అంగన్‌వాడీ టీచర్లు, సూపరువైజర్లు గుర్తించి డీసీపీయూ, చైల్డ్ హెల్ప్ లైన్ సహాయంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశ పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల నిషేధానికి, కేసుల నమోదుకు బాల్య వివాహ నిషేధ అధికారులైన తహసీల్దార్, సీడీపీవో, పంచాయతీ సెక్రటరీ తదితరులు సహకరించాలన్నారు. బాలలకు పౌష్టికాహారం అందుతుందా లేదా వారి ఆరోగ్య స్థితిగతులు ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు సీడీపీవోలు పర్యవేక్షించాలన్నారు. జిల్లాను బాలల సమస్యలు లేని జిల్లాగా మార్చాలని అందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్, డీహెచ్ఈడబ్ల్యూ, సఖి తదితర విభాగాలు అందిస్తున్న సేవలపై గ్రామాల్లో విరివిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను రాష్ట్ర కమిషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి, మహదేవ్‌పూర్ సీడీపీవోలు అవంతి, రాధిక, డీసీపీఓ వెంకటస్వామి, సఖి అడ్మిన్ గాయత్రి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అనూష, సీహెచ్ఎల్ కోఆర్డినేటర్ తిరుపతి, పోషన్ అభియాన్ బాధ్యులు యోచన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డీసీపీయూ, సీహెచ్ఎల్, సఖి, డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ-సేవ క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం..

నవతెలంగాణ-మల్హర్‌రావు.



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత హీ-సేవా పైన క్విజ్ ప్రోగ్రాం నిర్వహించినట్లుగా పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ శనివారం తెలిపారు. ఈ పోటిల్లో గెలుపొందిన టీం సభ్యులకు మండల ఎంపీడీవో కె.శ్యామ్‌సుందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విజయదేవి చేతులమీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేసినట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్-ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ ఎం.రవీందర్, అధ్యాపక బృందం, బహుమతులు గెలుపొందిన విద్యార్థులు నందిని, కీర్తి ,హర్షిత, అమూల్య, పుష్ప, చందన, అభినయ, అనుష, సాయిమాళవిక, కావ్య శ్రీలు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై అభ్యంతరాలు స్వీకరించని కార్యదర్శి కార్యదర్శిపై విచారణ చేయించి సవరణ చేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామపంచాయతీ సంబంధించిన ఓటర్ జాబితాలపై అభ్యంతరాలు లిఖితపూర్వకంగా ఇచ్చినా గ్రామ కార్యదర్శి స్వీకరించడం లేదు. గ్రామపంచాయతీ సం బంధించిన ఓటర్ జాబితాలో వార్డు జాబితాలో ఒకే ఇంటిపేరు సంబంధించిన గత 2018 ఓటర్ల జాబితా తయారు చేయాలని కోరినా సంబంధిత ఎంపీడీవో, ఎంపీవోలకు తెలపగా గ్రామ కార్యదర్శి రాతపూర్వకంగా ఇవ్వాలని ఆదేశించినప్పటికీ కార్యదర్శి తీసుకోవడం లేదని నా ఇష్టప్రకారం చేస్తున్నానని చెప్తున్నారని, రెండో వార్డు ఓటర్లు తెలిపారు. మొత్తం మీద గ్రామపంచాయతీలో ప్రతి వార్డులో అనేక లోటుపాట్లు ఉన్నాయని, సరిదిద్దాలని చెప్పినా పట్టించుకోవడంలేదని నా ఇష్ట ప్రకారం చేస్తా. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అవార్డు ఓటర్లు తెలిపారు. సంబంధిత కార్యదర్శిపై వెంటనే విచారణ జరిపించి 2018 గ్రామపంచాయతీ వార్డు ప్రకారం సవరణ చేయాలని కోరుతున్నారు.

కొనసాగుతున్న పోషణ అభియాన్ కార్యక్రమం

నవతెలంగాణ-మల్హర్ రావు.



పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలో పోషన్ అభియాన్ కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం నాచారం గ్రామంలో అంగన్ వాడీ టీచర్ విజయ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లులకు పిల్లల పోషణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్‌వాడీకేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణులకు సూచించారు. గర్భవతులు ఆకుకూరలు, కూరగాయలు తింటే రక్తహీనతనను నివారించవచ్చన్నారు. ఈసందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతపై వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నర్సయ్య, తిరుపతిరెడ్డి, సదయ్య, వైద్యసిబ్బంది, ఆయాలు, గర్భిణీలు, చిన్న పిల్లల తల్లులు, ప్రజలు పాల్గొన్నారు

నవతెలంగాణ

జనగామ

4

ఆదివారం | సెప్టెంబర్ 22, 2024 | www.navatelangana.com

ఇనుపరాడ్‌తో తల్లిని కడతేర్చిన తనయుడు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఇనుపరాడుతో కొట్టి తల్లిని తనయుడు కడతేర్చిన ఘటన మండలంలోని నమిలిగొండ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు గ్రామానికి చెందిన సముద్రాల లక్ష్మీ (65)కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. ఈమె చిన్న కుమారుడు సముద్రాల సతీష్ భార్య, ఇద్దరు పిల్లలతో కాజీపేట ప్రాంతంలో జీవిస్తున్నారు. కాగా శుక్రవారం రేషన్ కార్డు నిమిత్తం భార్యాభర్తలు ఇద్దరూ కలిసి గ్రామానికి రాగా తల్లి వంట చేసి పెట్టింది. నిందితుడి భార్యతిరిగి వెళ్ళిపోయింది. అర్థరాత్రి సమయంలో ఒక్కసారిగా నిద్రిస్తున్న తల్లి పై కుమారుడు సతీష్‌ఇనుపరాడుతో బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మరణించింది. పక్కనేఉన్న పెద్ద కుమారుడు శబ్దంవిని వెళ్లి చూడగా రక్తం మడుగులో ఉన్న తల్లినిచూసి భయాందోళనకు గురై చుట్టూపక్కల వారిని నిద్ర లేపారు. దీంతో గ్రామానికి చెందిన వారు 100 డయల్‌కు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మతురాలిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

ఐతే గత నాలుగేండ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయాడని, గతంలో కూడా పలుమార్లు గొడవకు దిగి బంధువులపై దాడికి పాల్పడ్డాడని బంధువులు అంటున్నారు. నిత్యం అందరితో కలివిడిగా ఉంటూ, కష్టపడి పని చేసుకుని పోషణ గడిపేదని, జన్మనిచ్చిన కన్నతల్లిని అకారణంగా కడతేర్చడంతో చుట్టూపక్కల మహిళలు కన్నీరుమున్నీరవుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలిపారు.

27, 28 తేదీల్లో క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 27,28 తేదీలలో మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలతో పాటు బాలికల గురుకుల పాఠశాలలో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని విద్యాశాఖ మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 14,17ఏళ్లలోపు విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌జిఎఫ్ఐ మండల సెక్రెటరీ మామిండ్ల సొమ్మల్లు, కన్వీనర్ కూటికంటి శ్రీనివాస్, పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు చిట్యాల యాది, కోడిశాల అశోక్, అందె మంజుల, స్పందన, పిఈటిలు గట్టు మనోహర్, మధు, గణేష్, శ్రీనివాస్, శరత్, స్వప్న, సాంబరాజు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీని సాధించుకునేంతవరకు ఉద్యమం

నవతెలంగాణ-పాలకుర్తి



ఎల్లమ్మగడ్డ తండాను గ్రామపంచాయతీగా సాధించుకునేంత వరకు ఉద్యమిస్తామని ఎల్లమ్మ గడ్డ తండావాసులు స్పష్టం చేశారు. శనివారం తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్‌కు ఎల్లమ్మ గడ్డను గ్రామపంచాయతీ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ గడ్డ తండాను అయ్యంగార్ పల్లి జీపిలోకి విలీనం చేశారని అన్నారు. ఎల్లమ్మ గడ్డ తండాను గ్రామపంచాయతీగా మార్చాలని లేనిపక్షంలో బమ్మెర జీపీలో విలీనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లూనావత్ సునీల్, బాణావత్ రమేష్, బొజ్జ, బిక్కు, సోమ్లు, చిన్న రమేష్, శంకర్, దామోదర్, నునావత్ చిరంజీవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

కొండ లక్ష్మణ్ బాపూజీ అందరికీ ఆదర్శం

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ సాధన ఉద్యమంలో మంత్రి పదవిని సైతం వదులుకొని రాజీలేని పోరాటం చేసిన, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ అందరికీ ఆదర్శమని గూడూరు చేనేత సహకారసంఘం చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాచర్ల సారయ్య పెనుగొండ రమేష్ లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ గౌరవ అధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వర్లు, కూరపాటి సుదర్శన్, చిలుకమారి వెంకటేశ్వర్లు, చిదురాల మార్కండేయ, చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని రమేష్, రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ, చిదురాల ధనుంజయ, బైరు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదును అందించిన అధికారులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఆర్టీసీ డీలక్స్ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో పోగొట్టుకున్న నగదును స్థానిక ఆర్టీసీ అధికారులు బాధిత ప్రయాణికురాలికి శనివారం ఉదజేశారు. ఉప్పల్ నుండి జనగామకు వస్తున్న ఒక మహిళా ప్రయాణికురాలు లగేజ్ ఎక్కువగా ఉన్న కారణంగా బ్యాగు సీటు పైన వేసి బస్సు ఎక్కలేకపోయింది. బ్యాగును బస్సులోనే మర్చిపోవడంతో సదరు బ్యాగును బస్ కండక్టర్ డిపో అధికారులకు అప్పచెప్పారు. బ్యాగులో రూ.4500లు నగదు ఉంది. తిమ్మాపురం గ్రామ బాధిత మహిళలు అజీజ, బిపాసా, డిపోలో సంప్రదించగా వారికి అందజేశారు. అలాగే మర్యాద దినోత్సవం సందర్భంగా డిపో మేనేజర్ స్వాతి, ట్రాఫిక్ సూపర్వైజర్లు బస్సులలో ఎక్కి ప్రయాణికులకు పువ్వులు ఇచ్చి ముచ్చటించారు.

గబ్బెట ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-జనగామ



నో బ్యాగ్ డే సందర్భంగా రఘునాథపల్లి మండలం గబ్బెట ప్రాథమిక పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. బయటి ఆహారాన్ని తినొద్దని, ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి భోజనమే శ్రేయస్కరమనే సదుద్దేశంతో ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించినట్లు హెచ్‌ఎం సునంద వివరించారు. దాదాపు 40 రకాలైన వంటలను తయారు చేశారు. తెలంగాణ ప్రాంతంలో విశేష ఆదరణ ఉన్న వంటకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం, పాఠశాల ఉపాధ్యాయులు యాదయ్య, రవీందర్ రెడ్డి, సునీత, ఉమాదేవి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అంజమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.

ఐసిడిఎస్ పోషకాహార మాసోత్సవం

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని రైతు వేదిక భవనంలో పోషకాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్ భూక్య రంగమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ నాగేశ్వరచారి హాజరుకాగా తొలుత పోషకాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన లోగో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ సత్యవతి, హెల్త్ సూపర్వైజర్ సుజాత, ఏఎన్ఎమ్ వసంత, ఆశ వర్కర్స్, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కన్నెబోయిన ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబీకులకు రూ. 6వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గొల్ల సోమ్మయ్య, వంగ సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల అడ్డా కోసం స్థలాల పరిశీలన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డా కోసం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జిల్లాకార్మికశాఖ అధికారి ఆర్.కుమారస్వామిలు శనివారం వివిధ ప్రాంతాల్లో స్థల పరిశీలన జరిపారు. రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కృష్ణఆదిత్య ఆదేశానుసారం కలెక్టర్ సూచనతో ప్రభుత్వస్థలాల కోసం అన్వేషించారు. ప్రస్తుతం గిర్నిగడ్డలో పాతలేబర్ అడ్డా పూర్వకాలం నుండి కొనసాగుతుండగా ఇటీవల స్థానిక ఆర్టీసీ చౌరస్తా వద్ద నూతనంగా లేబర్ అడ్డ కొనసాగుతుంది. రోడ్లపైనే భవన నిర్మాణ కార్మికులు నిలుచోని ఉంటుండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందిగామారింది. దీనిని గమనించిన జిల్లా అధికారులు ప్రస్తుతం కొనసాగుతున్న లేబర్ అడ్డాలకు అతి సమీపంలో కనీసం 100 గజాల ప్రభుత్వ భూమికోసం పట్టణమంతా జల్లెడ పడుతున్నారు. కానీ అనుకూలమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలం లేదని అధికారుల పరిశీలనలో వెళ్లడైంది. దీంతో అవసరమైన అవసరమైన మేరకు ప్రభుత్వ స్థలాన్ని అనుకూలమైన ప్రాంతంలో వెతికి పెట్టాలని జనగామ తహసిల్దా ర్ ను కలెక్టర్ ఆదేశించారు.

పీఆర్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జెడ్పీ సమీక్షా సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-జనగామ

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గ్రామాల్లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా అధికారులతో జిల్లా పరిషత్ అభివృద్ధి పనుల ప్రగతిని జెడ్పీకార్యాలయంలో జెడ్పీసీఈవో సరిత ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.మండల ప్రత్యేకఅధికారులు, ఇంజనీరింగ్, ఎంపిడిఓలు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో చేపట్టిన స్టేట్‌ఫైనాన్స్ కమిషన్, సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్‌ల క్రింద ఎంపిపి, జెడ్పిపి గ్రాంట్‌ల క్రింద మంజూరైన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. గ్రామాల పరిపుష్టికై కేటాయించబడ్డ 15వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించి పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల పరిషత్‌ల ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 762 పనులు మంజూరు కాగా 507 పూర్తయినవని, 167 పనులు పెండింగ్లో ఉండగా 84 పనులు వివిధ కారణాలవల్ల ప్రారంభించబడలేదన్నారు.

రాష్ట్ర గ్రాంట్ల నుంచి 259 పనులు చేపట్టగా 195 పనులు పూర్తికాగా 44 పనులు కొనసాగుతున్నాయని మరో 20పనులు చేపట్టవలసి ఉందన్నారు. జనగామ కార్యాలయం నుంచి ఎఫ్ఎఫ్‌సి నిధులతో 269 పనులు చేపట్టగా 179పనులు పూర్తి కాగా 22పనులు నిర్మాణంలో ఉన్నాయని 68 పనులు మొదలు పెట్టవలసి ఉందన్నారు. జిల్లా పరిషత్ నుండి రాష్ట్ర నిధుల ద్వారా 136 అభివృద్ధి పనులు చేపట్టగా 105 పనులు పూర్తి కాగా 9 పనులు నిర్మాణంలో ఉన్నాయని, 22 పనులు చేపట్టబడలేదన్నారు. ఇందులో భాగంగా నిర్మాణంలో ఉన్న పనులను అక్టోబర్ 15 నాటికి పూర్తిచేయాలని, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే చేపట్టవలసిందిగా అధికారులనుఆదేశించారు. పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టినపనులకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాలను కూడా వెంటనే చేపట్టాలన్నారు. రోడ్లు, తాగునీటి పైప్‌లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఫుట్ పాత్, సోలార్ లైట్స్, కాంపౌండ్ వాల్ పనుల పురోగతిని అడిగితెలుసుకున్నారు. జిల్లాలోని 12 మండలాల వారీగా సంబంధించిన అధికారులతో 2022-23, 2023-24 సంవత్సర కాలాలలో కేటాయించిన నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులు దశల వారీగా సమీక్షించారు. 100శాతం పనులు పూర్తి చేసిన 4 మండలాలను బెస్ట్‌మండలాలుగా ఎంపిక చేస్తామన్నారు. జఫర్‌గడ్, చిల్పూర్, బచ్చన్నపేట, స్టేషన్ ఘన్పూర్, దేవరుప్పుల మండలాలలో అత్యధికంగా పెండింగ్ ఉందని జాప్యం తగదన్నారు.

చిల్పూర్, రఘునాథపల్లి మండలాల్లో కేజీబీవీ పాఠశాలల పనులు పూర్తి చేయాలన్నారు. పనులు త్వరితగతిన చేపడితే అధికారులపై ఒత్తిడి తగ్గుతుందని, సమస్యలు కూడా ఉత్పన్నం కావన్నారు. అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- పెండింగ్ పాల బిల్లులను వెంటనే విడుదల చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీలలో ప్రధాన గ్యారెంటీ అయిన రైతురుణ మాఫీ ఎలాంటి షరతులులేకుండా రుణం పొందిన ప్రతీ రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లింగంపల్లిలో సీపీఐ(ఎం) 13వ శాఖ మహాసభ బడేంగల బాలరాజు అధ్యక్షత వహించగా సందర్భంగా మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాసభల సూచికగా పార్టీ పతాకాన్ని కనకారెడ్డి ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వము నిర్బంధాలు విధించి పోరాటాలను అణిచివేసే ప్రయత్నం చేస్తేనే మూడోసారి అధికారంలోకి రాకుండా రాష్ట్రవ్యాప్తంగా అడ్డుకున్న విషయాలుమర్చిపోవద్దు అని, రాష్ట్రంలో కేసీఆర్ ను గద్దె దింపడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ప్రజా సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారానికి నోచుకోకుండా అలాగే ఉన్నాయని ప్రధానమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కారం కోసం కృషి చేయాలని పాల రైతులకు గత ఐదు నెలలుగా పాల బిల్లులు రాక పశువుల దాన కోసం అప్పుడు తెచ్చి పశువులను పోషించాల్సి వస్తుందన్నారు.

రైతుబంధు పథకం 6నెలలకు ఒకసారి పంటసీజన్‌లో వేయాల్సిన రైతు బంధు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ఇస్తామని చెప్పి కూడా ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లింగంపల్లికి బస్సు సౌకర్యం లేక మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. పసుల డాక్టర్ లేక పశువులు అనారోగ్యానికి గురైతే మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందన్నారు.

ఈ మహాసభలో నూతన గ్రామ శాఖమహిళా కార్యదర్శిగా మన్నే లక్ష్మి కల్పన, మరోశాఖ కార్యదర్శిగా బడెంగల బలరములు ను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మహాసభలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండవెంకటేష్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, బండకింది బాల్ నారాయణ, తాడూరి వెంకటవ్వ, తాడెం రాములు, పొన్నాల రాజవ్వ, నర్సిహులు, బాలరాజు, పాపవ్వ, కనకయ్య, రమ, పోషయ్య, రాంచెంద్రయ్య, రుక్కవ్వ తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు రాజకీయాలు తగవు : మాజీ మంత్రి ఎర్రబెల్లి

- బీఆర్ఎస్ నాయకుల అరెస్టు నిరసిస్తూ భారీ ర్యాలీ



నవతెలంగాణ-దేవరుప్పుల

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి కక్షసాధింపు రాజకీయాలు చేస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. మండలంలోని చిన్నమడూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయం నుండి స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీనిర్వహించారు. కాగా చిన్నమడూరులో రియాల్టర్ కిడ్నాప్ ఉధంతం చిలికిచిలికి రాజకీయగాలివానగా తయారైంది. మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికార అండదండలతో స్థానిక పాలకుల ప్రోద్బలంతో బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, పోలీసులు సైతం అధికార పార్టీకి దాసోహమై కార్యకర్తలను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఎర్రబెల్లి ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను గాలికివదిలేసిన పాలకులను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్ చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలేసి, మాజీ సర్పంచి ఎంపీటీసీ కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు నమోదుచేసి జైలుకు పంపడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ని కేసులను ఎదుర్కొంటామని, ఎన్ని సార్లైనా జైలుకువెళ్తామని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 26 వరకు కిడ్నాప్ చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా తమ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వంతో కలిసి నిరసన దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. 14నెలల క్రితం నాటి ప్రజాప్రతినిధులు వ్యాపార నిమిత్తం జరిపిన లావాదేవీలపై కలుగజేసుకుని అక్రమ కేసులు బనాయించడం ఏంటని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి పాండురంగారావు గత నెలలో కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేసినా నేటికీ పట్టించుకోలేదని పోలీసులపై మండిపడ్డారు. తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని, కార్యకర్తల కోసం ఉపవాస దీక్షలు చేయడానికి సిద్ధమేనని పేర్కొన్నారు. ఏసీపీ నరసయ్య ర్యాలీని అడ్డుకొని దయాకర్ రావుతో డీసీపీ, సీపీలతో మాట్లాడించి కాంగ్రెస్ నాయకులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో నిరసన ర్యాలీని విరమించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లాసుందర్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు కోతి ప్రవీణ్, కొత్త జలంధర్‌రెడ్డి, సోమనరసయ్య, సోమని, ఇంటి మల్లారెడ్డి, కొడకండ్ల పాలకుర్తి మండలాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ



మార్కెట్ యార్డులో రైతులు అమ్ముకోవడానికి వచ్చిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం జనగామ వ్యవసాయ మార్కెట్‌యార్డును కనుకారెడ్డి సందర్శించి పరిశీలించారు. మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకోవడానికి వచ్చిన రైతులతోపాటు అక్కడి హమాలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డులో రైతుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతిభవనం, మంచినీటి ఏర్పాట్లను సందర్శించారు. ఈ సందర్భంగా కనుక రెడ్డి మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్లో రైతులకు మంచినీరు, విశ్రాంతి భవనం ఏర్పాటు చేయడం తెలంగాణ రైతు సంఘం పోరాట ఫలితమేనని అన్నారు. తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ వ్యవసాయ మార్కెట్లో మార్కెట్కు వస్తున్న రైతులకు ప్రజలకు మంచినీళ్ల విశ్రాంతిభవన్ సీసీ కెమెరాలు సబ్సిడీ భోజనం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని గతంలో డిమాండ్ చేశామన్నారు. రైతు సంఘం కోరిక మేరకు మార్కెట్లో రైతుల సౌకర్యం కోసం అధికారులు మంచినీరు విశ్రాంతిభవనం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్‌కు వచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వాటిని గుర్తించి ఏర్పాటుచేసిన అధికారులకు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. అలాగే వ్యవసాయ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ మేరకు మార్కెట్‌యార్డ్‌లో సిసి కెమెరాలు, సబ్సిడీ భోజనం వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రైతులకు అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రమావత్ మీటియానాయక్, మంగ బీరయ్య, కే కనకయ్య, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

సర్వే శాఖ పనితీరును మెరుగు పరుచుకోవాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సర్వే శాఖ పనితీరుపై కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్‌లో సహాయ సంచాలకులు ఆధ్వర్యంలోసంబంధిత సర్వే శాఖ అధికారులు, సిబ్బందితో సర్వే పను లను శనివారం కలెక్టర్ సమీక్షించారు. 486 సర్వేచేయవలసి ఉన్నందున పనులలో జాప్యం తగదని వేగవంతం చేయాలన్నారు. రోజువారీ లక్ష్యాలను రూపొందించుకోవాలని సర్వే అధికారులను ఆదేశించారు. కోర్ట్ కేసుల వరకు వెళ్లకుండా చేసుకోవాలన్నారు. సర్వే చేపట్టి నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేసి నివేదిక ఇవ్వాలి. జనగామలో పెండింగ్ ఎక్కువగా ఉందన్నారు. అక్టోబర్ 21వ తేదీ లోగా సర్వేలన్ని పూర్తిచేయాలని, గూగుల్ షీట్ రూపొందించి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలన్నారు.టిఎం33లో ప్రభుత్వస్థలాలు, కాలువలు, వక్ఫ్‌బోర్డ్, ఆబాదిలేగాక ఎఫ్‌టిఎల్ పరిధిలోని చెరువులు, కుంటలు సర్వేచేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు మన్యం కొండ, ఉప సర్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఈనెల 27న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థి మహాగర్జనను వేలాదిగా విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థిలోకానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల ముఖ్య నాయకుల సమావేశానికి ధర్మబిక్షం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచిన రాష్ట్ర విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదన్నారు. హాస్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని సొంత భవనాలుగా నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జిలను రూ.3 వేలకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సుమారు రూ.7వేల కోట్లకు పైగా విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు సుమా, ఆర్య, మండల కార్యదర్శి మురళి, నాయకులు దీన, నివేదిక, నిఖిల్, ఆనంద్, చినమయి రేఖ, శ్రీవిద్య, హారిక, కావ్య, స్రవంతి, విజయ్, సందీప్, భానులు పాల్గొన్నారు.

విద్యాబోధనకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6 7 8 తరగతి లకు తెలుగు బోధన ఇంటర్మీడియట్లో ఎకనామిక్స్,కామర్స్ లో విద్యా బోధించేందుకు అర్హులైన ఆసక్తి కలిగిన వారు ఈనెల 23వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఆదర్శ పాఠశాల లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భాను ప్రసాద్ తెలియజేశారు.

ప్రకృతిలో లభించే పోషకాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.విష్ణు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత మాట్లాడుతూ ప్రకతిలో సహజ సిద్ధంగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. సరియైనపాలలో పోషకాహారం అందినప్పుడే మెదడు ఎదుగుదల ఉంటుందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం లభించినప్పుడే ఎత్తు పెరుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, అంగన్వాడి టీచర్ అమత, రాజ కళ, సోమలక్ష్మి, రాజేశ్వరి, జగదీశ్వరి పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గడ్

టీపీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ను శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, జఫర్‌గడ్ పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, జిల్లా పార్టీ నాయకులు గుజ్జరి రాజు, కాంగ్రెస్ జఫర్‌గడ్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, జఫర్‌గడ్ మాజీ ఎంపీపీ గాదేపాక అయోధ్య, జిల్లా నాయకులు మండల యాదగిరి, కుల్లా మోహన్ రావు, అన్నెపు అశోక్, బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి రమేష్, రాజిరెడ్డి, శిరీష్ రెడ్డిలుమర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

శుద్ధినీటి కేంద్రం ఎదుట గ్రామస్తుల నిరసన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



శుద్ధమైన నీరు అందించని వాటర్‌ప్లాంటుతో విషజ్వరాల బారిన పడుతున్నామని మండలంలోని నమిలిగొండ గ్రామస్తులు గాదె రాజు, అట్ల రాజు, కోలఅశోక్, పదిర శ్రవణ్, గుర్రపు కుమార్, కోల తిరుపతి, పెండెల రమేష్, ఓరుగంటి రమేష్, పూంద్ర రాజిరెడ్డి, మచ్చ సతీష్, పులి నరేష్, దాసి రాజు, ఉదయ్,చందు, స్థానిక ఐజల్‌వాటర్ ప్లాంటు ఎదుట నిరసన వ్యక్తం చేసి, పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్లాంటు ఏర్పాటు చేసి పదేళ్లు దాటిందని, ఒక్కసారైనా సరిగ్గా ప్లాంటు నడవలేదన్నారు. ఈ విషయమై ఐజల్ సంస్థ క్లస్టర్ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్లాంటు నిర్వహణ పైఅధికారుల సూచనలతోనే సాగుతుందని తెలిపారు. 2014లోగ్రామపంచాయితీ కమ్యూనిటీ ప్లాంటుగా ఏర్పాటు చేశామని, ప్రతీసారి ఇబ్బందులు తలెత్తకుండా ఒక కమిటీ ఏర్పాటుతో నడపాలని చెప్పాం. కానీ గ్రామస్తులు అంగీకరించడంలేదని తదుపరి చర్యలకోసంపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజల్ ప్లాంటు ఫీల్డ్ అసిస్టెంట్లు రాజేశ్వర్, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని ఎర్రబెల్లిలో 6 కల్యాణలక్ష్మి చెక్కులు శనివారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ కుమార్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మద్దసాని వరుణ్‌కుమార్, మండల నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గజ్జలసురేష్, దస్తరి కిషోర్, కాలేరు శ్రావణ్, గూడ యాదగిరి, దయాకర్, సింగారపు రాజు, నెరవేల దిలీప్, రాజేందర్, డి.సురేష్, ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం సెప్టెంబర్ 22, 2024 www.navatelangana.com



అతిథి అధ్యాపకులను రెన్యూవల్ చేయాలి

ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణ

నవతెలంగాణ-తొర్రూరు

ఇంటర్ బోర్డు అధికారుల తప్పిదం వల్ల పలువురు అతిథి అధ్యాపకులను ప్రభుత్వం రెన్యువల్ చేయలేదని, వెంటనే వారిని రెన్యువల్ చేయాలని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ కోరారు. అతిథి అధ్యాపకుల రెన్యువల్ సమస్యపై శనివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడుతూ అతిథి అధ్యాపకుల రెన్యూవల్ వ్యవహారంలో ఇంటర్ బోర్డు రాష్ట్ర ఫైనాన్స్ విభాగంకు తప్పుడు జాబితా ఇచ్చిందని, దానివల్ల 65 మంది అతిథి అధ్యాపకుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. జీవో నెంబర్ 1219 లో ప్రస్తుతం పని చేస్తున్న పోస్టులను చూపించలేదన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఆగస్టు వరకు పనిచేసిన పలువురు అతిథి అధ్యాపకులను రెన్యూవల్ చేయకపోవడం సరికాదన్నారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యం వల్ల పలు సబ్జెక్టులు బోధించేందుకు అధ్యాపకులు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అధ్యాపకులకు జరిగిన అన్యాయంపై ఇంటర్ బోర్డు కమిషనర్ జెడి, ఆర్‌జేడీ అధికారులను కలిసినా న్యాయం చేయకపోవడం సరికాదన్నారు. పలువురు అధ్యాపకులను రెన్యూవల్ చేయకపోవడం వల్ల ఆయా సబ్జెక్టుల తరగతులు నిలిచిపోయాయన్నారు. సబ్జెక్టు బోధించేవారు లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్, బోటనీ, ఎకనామిక్స్, జువాలజీ సబ్జెక్టులు సాంక్షన్ పోస్టులు అయినప్పటికీ ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఫైనాన్స్ అప్రూవల్ లేదని అధికారులు చెప్పడం భావ్యం కాదన్నారు. తొర్రూరు కళాశాలలో ఫిజిక్స్, బాటని గెస్ట్ లెక్చరర్ లను వెంటనే రెన్యూవల్ చేయాలన్నారు. బోర్డు అధికారుల తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, వెంటనే అతిథి అధ్యాపకులను అందరినీ రెన్యూవల్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు శివరామకృష్ణ, అలీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

23న చలో హైదరాబాద్‌కు తరలి రావాలి

సీఐటీయూ కార్యదర్శి పసుపులేటి యాదగిరి

నవతెలంగాణ -మరిపెడ

23న చలో హైదరాబాద్‌కు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీసీ డబ్ల్యూ ఎఫ్ సీఐటీయూ మండల కార్యదర్శి పసుపులేటి యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం రాంపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశం చింత వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఈనెల 23న చలో హైదరాబాద్ జరిగే ధర్నాకు హాజరుకావాలని గ్రామ కమిటీ చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. లేబర్ కార్డు తీసుకున్న ప్రతి కార్మికుడు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ అధ్యక్షుడు చింత వెంకన్న, ప్రధాన కార్యదర్శి పొడుపు గంటి వెంకన్న, పరశురాములు, రాములు, ఎల్లయ్య, శీను, ముస్తాబ్ ,నాగరాజు, సిహెచ్ వీరంజిలు హాజరయ్యారు.

గురుకులాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి...

వైద్య ఆరోగ్య శాఖ అధికారి

గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల తనిఖీ..

నవతెలంగాణ -మరిపెడ



గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. శనివారం మరిపెడలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ బాలుర స్కూల్, కాలేజీని వైద్య సిబ్బంది తో కలిసి ఆయన తనిఖీ చేసారు. హాస్టల్ పరిసరాలు, హాస్టల్ గదులు, వంటశాల, స్టోర్ రూమ్, డైనింగ్ హల్ తిరిగి పరిశీలించారు. స్కూల్ ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే వర్కర్స్ పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయ్యాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవినాయక్, గురుకుల ప్రిన్సిపాల్ దయాకర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ కృష్ణ, సిరి, ఏఎన్ఎం ఝాన్సీ, ఆశ కార్యకర్త జ్యోతిలు పాల్గొన్నారు.

ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు ఆత్మీ య సమావేశం శనివారం నిర్వ హించారు. అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించారు. మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్ లో సమావేశం నిర్వహించి కేసముద్రం మండల ఉద్యమకారుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా చాగంటి కిషన్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్, కోశాధికారిగా దామెరకొండ ప్రవీణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా గుగులోతు దస్రు నాయక్, కన్న యాకయ్య, ఎడ్ల అశోక్ రెడ్డి, గుంజపొడుగు కొమ్మన్న, మోడం రవీందర్‌గౌడ్, దార్ల రామ్మూర్తి, భట్టు శ్రీను, గంజి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.అశోక్ స్టాలిన్‌లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొలిపాక వెంకన్న పింగిలి శ్రీనివాస్, గంధసిరి సోమన్న, మోడెం వెంకటేశ్వర్లు, మంద భాస్కర్, చిన్నాల కట్టయ్య, కార్యదర్శులుగా దండు శ్రీనివాస్, చందా గోపి, నీలం యాకయ్య, శివారపు శ్రీధర్, తరాల సంపత్, కూన భద్రాద్రి, సభ్యులుగా వేల్పుల రేవంత్, బాలు మోహన్, గాండ్ల మలేంద్రం, నాయిని స్వామి, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, తుంపిల్ల వెంకన్న, వాంకుడోత్ సూర్య, జనిగల పరమేశ్వర్, కర్పూరపు మురళి, లింగాల పిచ్చయ్య, పోలు వెంకన్న, ఇమామ్ అలీ, వెంకట్‌ఖన్నా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం స్థానిక కోర్టులో తొర్రూరు కోర్టు పరిధిలో గల పోలీసు వారితో జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించామని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ మట్కా సరిత తెలిపారు. ఈనెల 28న తొర్రూరు కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈకార్యక్రమంలో రాజీకి అవకాశమున్న క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదా, చెక్‌పవర్, ఎక్సైజ్ సంబంధిత, బ్యాంకు సంబంధిత, పెట్టి కేసులు పరిష్కరించబడతాయని, కావున కక్షిదారులు ఈఅవకాశాన్ని వినియోగించుకొని తమ తమ కేసులను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. కక్షిదారులు రాజీమార్గం తో తమ తమ కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ లోక్ అదాలత్‌లో మద్యం సేవించి పట్టుబడిన 89 కేసుల్లో రూ.89 వేల జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు.



మంత్రి దామోదర రాజనర్సింహకు శుభాకాంక్షలు తెలిపిన ఆరోగ్య మిత్రలు

నవతెలంగాణ-గూడూరు



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఆరోగ్య మిత్రలు సమస్యలను పరిష్కరించినందున ఆరోగ్య మిత్రుల సంఘం ఆధ్వర్యంలో శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనంతో కనీసం క్యాడర్ లేకుండా విధులు నిర్వహించిన ఆరోగ్య మిత్రలను సమస్యలను పరిష్కరించి ఆరోగ్య మిత్రలను డీఈవోగా క్యాడర్ పెంచుతూ వేతనం రూ.19500 పెంచుతూ నిర్ణయం తీసుకున్నందున మంత్రి కి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో జనరల్ మేనేజర్, సీఐటీయూ గౌరవ అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య. రాష్ట్ర కార్యదర్శి కుమార్‌లకు మహబూబాబాద్ జిల్లా ఆరోగ్య మిత్రల సంఘం అధ్యక్షులు రాసాల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక మాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి..



ఇన్ స్ట్రాగ్రాం సహాయంతో రూ.21లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు రఘును అభినందించి, సత్కరించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్..

నవతెలంగాణ-మహబూబాబాద్

సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓమహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కు లేనివారయ్యారు. ఈఅంశాన్ని లిమహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్ట్రాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు. పెద్దఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షలు నిరుపేదకుటుంబానికి ఆర్థికసాయంగా అందింది. ఈవిషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్‌లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువాకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్సైసతీష్‌లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు. మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేధితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్‌కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు. తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్‌కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రూరల్ సీఐ సర్వయ్య కురవి ఎస్సై సతీష్, దుడ్డెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అశాస్త్రీయమైన టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు ఉపసంహరించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు



విద్యారంగ బలోపేతం కోసం మా ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ప్రభుత్వం చెపుతూనే అశాస్త్రీయంగా సర్దుబాటు చేయాలనే పేరుతో విద్యాశాఖ జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలు అసంబద్ధంగా ఉన్నాయని, విద్యార్థులు కూడా వెళ్లిపోయేలా చేసి బడుల మూసివేతకు దోహదం చేసేలా ఉన్న ఆ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం నాగమల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 10 మంది పిల్లల వరకు ఒకరు, 11 నుండి 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు వుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం వుండదన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంటుందని, ఎవరు కూడా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపే అవకాశం ఉండదని, దీని ద్వారా అనివార్యంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే పునరాలోచించాలని ఆయన కోరారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రభుత్వ విద్యను బలోపతం చేసేలా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రఫీ, రంజిత్, రాయలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పడి మృతి చెందిన విద్యార్థి మృతదేహానికి ఎమ్మెల్యే కోరం నివాళులు

నవతెలంగాణ-గార్ల:

శుక్రవారం కురిసిన భారీ వర్షానికి మండలంలోని పాత పోచారం గ్రామానికి చెందిన విద్యార్థి అల్లం ప్రవీణ్ మృతదేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం పోచారం గ్రామంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పిడుగు పడి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, కె.కుమార్‌గౌడ్, భూక్య నాగేశ్వరరావు, మన్నేపల్లి సైదయ్య, వెంకయ్య, లింగాల నాగేశ్వరరావు, బి.సురేష్, పి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి రూ.పది లక్షలు చెల్లించాలి: సీపీఐ(ఎం)

ఉరుములు,మెరుపులతో పిడుగు పడి మృతి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లం ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం ప్రకతి విపత్తు క్రింద పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, పిడుగు పడి తీవ్ర గాయాలైన ప్రవీణ్ తల్లి అల్లం కోటేశ్వరికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శనివారం కోరారు. డిగ్రీ చదువుతున్న ప్రవీణ్ పిడుగు పడి చనిపోవడం విచారకరమని, ప్రవీణ్ కుటుంబానికి సంతాప సానుభూతిని తెలిపారు.



ఉపాధ్యాయులంతా టీఎస్ యూటీఎఫ్ లో భాగస్వాములు కావాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ఉపాధ్యాయులంతా టీఎస్ యూటీఎఫ్‌లో భాగస్వాములు కావాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పలు పాఠశాలల్లో నిర్వహించారు. ఈసందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించగల సంఘం కేవలం టీఎస్ యూటీఎఫ్‌తోనే సాధ్యమన్నారు . మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి



ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ముందున్న సంఘం అన్నారు ఎన్నో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించిన ఘనత ఉందన్నారు. ఈ సంవత్సరం జరిగిన ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్లలో టీఎస్ యూటీఎఫ్ సంఘం యొక్క పోరాటంతోనే సాధ్యమైందన్నారు ప్రస్తుత ప్రభుత్వం పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ లను లను కూడా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈసభ్యత నమోదు కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యక్షులు ధనసరి రమేష్, గూడూరు మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేజవత్ రవీందర్, కార్యదర్శులు దేవేందర్, రమేష్‌లు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదు

అదనపు కలెక్టర్ లెనిన్ టొప్ప

ఆస్పత్రి, వసతిగృహాల తనిఖీ..



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను, మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మహబూబాబాద్ జిల్లా లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ టొప్ప ఆకస్మికంగా శనివారం తనిఖీలు చేపట్టారు. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ తనిఖీకి వెళ్లి వీధిలో ఉన్న డాక్టర్ వివరాలు. వార్డుల్లో ఉన్న రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరుపై ఆరా తీశారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని, ప్రజలకు సరైన వైద్యం అందించాలని సూచించారు. తదుపరి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల, బీసీ బాలుర వసతి గృహాలను వేరువేరుగా తనిఖీ నిర్వహించి విద్యార్థులకు సరైన వసతులు అందుతున్నాయా.. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. లోకల్ బాడీ కలెక్టర్ వెంట ఎంపీడీవో వీరస్వామి. ఎంపీఓ సత్యనారాయణ, గూడూరు కార్యదర్శి భీమా నాయక్. వైద్యులు. వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల నూతన కమీటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు:

పీఆర్‌టీయూ సంఘం నూతన మండల అధ్యక్షునిగా కొత్త నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి టి.రమేష్, శేష్‌కుమార్‌లు తెలిపారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పీఆర్‌టీయూ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు కొత్త నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శిగా గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా చారగుండ్ల శ్రీనివాస్ మహిళ ఉపాధ్యక్షురాలిగా గుగులోతు సరోజన, మహిళ కార్యదర్శిగా ఎండి.ఆజీమున్నీసా, కార్యదర్శిగా తుమ్మల ఫణీంద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఆర్‌టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ మిగిలిపోయిన పీజీ హెచ్ఎం పోస్టులను సైతం త్వరలో నింపే విధంగా పీఆర్‌టీయూ కృషి చేస్తుందన్నారు. త్వరలో ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించే దిశగా పీఆర్‌టీయూ ప్రయత్నం చేసిందన్నారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేసే విధంగా పీఆర్‌టీయూ సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి కందగట్ల రాకేష్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.లక్ష్మణ్ సురేషకుమార్, బాధ్యులు రామ్మోహన్ రెడ్డి సాయిలు, శ్రీనివాస్, బిక్కు చంద్రశేఖర్, జనార్ధన్, సుధాకర్, రమేష్, వెంకటేశ్వర్లు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మంచినీళ్లు రాక ప్రజల ఇక్కట్లు..!

పైపులైన్‌కు మరమ్మత్తులు చేయాలి

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం స్థానిక మహిళలు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి తాగడానికి నీళ్లు రావడం లేదని ఆవేదన చెందారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోండలేదని కాలనీవాసులు ఆరోపించారు. అంతేగాక ఈకాలనీలో గత అనేక సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నామని జిన్నా వరలక్ష్మి , దార మల్ల సృజన, డప్పు కంటి రమణ, తదితరులు తెలిపారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) నాయకులు కొండ ఉప్పలయ్య

అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని దర్గాలకాలనీ ఏరియా ప్రజలకు గత కొన్ని రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొండ ఉప్పలయ్య తెలిపారు. అంతేగాక గత కొంతకాలంగా వరదలు వాగులతో సాగిన నీరురాక ప్రజలు తాగడానికి మాత్రం సరైన నీరు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రావు కొనుక్కోవడానికి పైసలు లేవు పేదలు బతికేది ఎలా అంటూ ఉప్పలయ్య ప్రశ్నించారు. కావున గ్రామపంచాయతీ అధికారులు స్పందించి తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెండు రోజుల్లో పరిష్కరిస్తాం..

పంచాయతీ కార్యదర్శి బి.శ్రీలక్ష్మి

అబ్బాయి పాలెం గ్రామంలోని బీసీ కాలనీ పక్కన ఉన్న ఏరియాలో ఎత్తుగడ్డగా ఉండటం వల్ల నీళ్లు ఎక్కడం లేదని, దానిని రెండు మూడు రోజులలో పరిష్కారానికి కృషి చేస్తామని పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి తెలిపారు. గ్రామపంచాయతీ బాయి చెరువులో నీటమునిగిపోయిందని, మిషన్ భగీరథ నీళ్లు తక్కువగా వస్తున్నాయి దానిని రిపేర్ చేసి నీళ్ళు అందిస్తామన్నారు.

నేలమట్టమైన స్మశాన వాటికలు..!

ప్రభుత్వ నిధులు నీళ్ల పాలు..




నవతెలంగాణ-మరిపెడ

ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్మశానవాటికలు నేలమట్టమైనాయి. అప్పటికే నాసిరకంతో నిర్మించిన స్మశాన వాటికలు వరద తాకిడికి తునాతునకలు కాగా ప్రభుత్వం కేటాయించిన నిధులు నీళ్ల పాలయినాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని 44 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఇటీవల కాలంలో వరద తీవ్రతకు సుమారు 10 గ్రామాలలో స్మశానవాటికలు నేలమట్టమైనట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఆకేర్ పరిహాక ప్రాంతంలో ఏటి గడ్డల పైన బఫ్ఫర్ జోన్ లో నిర్మించినట్లు గతంలోనే విమర్శలు వచ్చినట్లు తెలిసింది, ఈ స్మశాన వాటిక పల్లె ప్రగతి పథకం కింద ఒక్కొక్క స్మశాన వాటికకు రూ.12 లక్ష 60 వేలు ఖర్చుపెట్టి నిర్మించారు. వరద తీవ్రతకు ముప్పు ప్రాంతాలైన ఉల్లెపల్లి, భూక్యతండా, బీచురాజుపల్లితండ ధర్మారం, బాల్ని ధర్మారం గ్రామంలో నేలమట్టమైనాయి, స్మశానవాటికలు నిర్మించిన వాటికి ఇప్పటికీ కొన్నింటికి బిల్లులు రాక స్థానిక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వ నిధులు నీళ్లపాలు అయినట్లు వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాబోయే కాలంలో ఇక్కడ నిర్మించనున్న స్మశాన వాటికలను ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించాలని ఆ గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/ఇనుగుర్తి

అక్రమంగా తరలిస్తున్న కలపను అటవీశాఖ అధికారులు శనివారం మండల పరిధిలో పట్టుకున్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న మామిడి కలపను ఎఫ్ఆర్ఓ రేణుక ఆధ్వర్యంలో పట్టుకున్నారు. అక్రమ కలప తరలింపుపై విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది బృందాలుగా తనిఖీలు చేపట్టారు. కేసముద్రం నుంచి వరంగల్ వైపుగా వెళ్తున్న మామిడి కలప తో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెంబడించి అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. రూ.60 వేల విలువచేసే 12 టన్నుల మామిడి దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. డ్రైవర్ సుభాన్ పై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో డిఆర్ఓ సక్రాం, బీట్ ఆఫీసర్ కొట్టం జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్య

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి..

నవతెలంగాణ-పెద్దవంగర:



ఆర్థిక సమస్యలతో ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొటగిరి శ్రీనివాస్ (42) గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. వృత్తి తో పాటుగా, గ్రామంలో తనకున్న కొద్దిపాటి పొలం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాగు కోసం, గృహ నిర్మాణం కోసం తెచ్చిన అప్పులు ఎలా చెల్లించాలని మనస్తాపానికి గురై శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న శ్రీనివాస్‌ను గమనించి కుటుంబ సభ్యులు తొర్రూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్ట్ మార్టం అనంతరం పోలీసులు, శ్రీనివాస్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని లాలు తండా గ్రామంలో నాటు సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేశారు. ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం దాడిలో భాగంగా 10 లీటర్ల నాటుసారా, 400 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశామన్నారు. ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈదాడులలో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, సుధాకర్, నరేష్, మల్లికార్జున్ ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.8లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత

నవతెలంగాణ-నర్సంపేట

ఇటీవల ఉన్మాది చేతిలో తల్లిదండ్రులను కోల్పోయిన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ.8లక్షల చెక్కును అందజేశారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో పదహారు చింతలతండాకు చెందిన బాధిత కుటుంబ సభ్యులు బానోతు దీపిక, మధన్‌కు ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.8లక్షల చెక్కును అందజేసి భవిష్యత్‌లో చదువులకు సహాయ సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

పీసీసీ అధ్యక్షుడికి 'తూర్పు' నేతల సన్మానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

పీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షిలను శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. శనివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో మహేష్ కుమార్‌గౌడ్‌తో



పాటు దీపాదాస్‌మున్షిలను కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రాజు మహమ్మద్ అయుబ్, మీసాల ప్రకాష్, కొత్తపల్లి శ్రీను, మడిపల్లి కష్ణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

గీసుగొండ : నూతనంగా ఎన్నికైన తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదారాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

సాంస్కృతిక సేన అధ్యక్షుడిగా సురేందర్

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం సాంస్కృతిక సేన అధ్యక్షుడిగా బిర్రు సురేందర్‌ను ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆధ్వర్యంలో శనివారం నియమించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎలాంటి కార్యక్రమాలకైనా అందరి కళాకారులతో మమేకమై విజయవంతం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నిమ్మాని శేఖర్‌రావు, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, కళాకారులు గడ్డం సుధాకర్, వెన్నమల వెంకటేష్, లక్ష్మణ రాజు, రమేష్, ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్యకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కష్ణయ్యను హైదరాబాద్‌లో ఆయన నివాసంలో శనివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మామిళ్ళ చెన్నయ్య,డా. జన్ను భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ ఆరోగ్య వంతమైన సమాజం కోసం కృషి చేయాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం ఆశ కార్యకర్తలు, అంగన్వాడీలు, వీవో అధ్యక్షుల, మహిళా సంఘాల ఆధ్వ ర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్‌నాయక్




మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండిఅక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత ఈ సేవ ప్రోగ్రాముల గురించి వివరించారు. మంచినీటి క్లోరినేషన్, తడి పొడి చెత్త సేకరణ దానివల్ల లాభాలు ప్లాస్టిక్ నివారణ వల్ల లాభాల గురించి వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాక శ్రీనివాసులు ఎంపీఓ పాక శ్రీనివాస్, జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు పాక రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి రఘు,మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, సీసీ కాంతయ్య పాల్గొన్నారు.

సొసైటీలోని అవినీతిపై చర్యలు చేపట్టాలి

సొసైటీ మాజీ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై చర్యలు చేపట్టాలని డీసీఓకు సొసైటీ మాజీ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి వినతిపత్రం అందజేశారు. సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన



67వార్షిక నివేదికలోని జమ, చెల్లింపులు, వ్యాపార, ఆదాయ వ్యయాలు, ఆస్తి బాధ్యతల పట్టికలను పరిశీలించాలన్నారు. సొసైటీలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని, దీనిపై పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2023-2024 ఆడిట్ రిపోర్టుపై అభ్యంతరాలను వ్యక్తపరిచి నివత్తం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదవత్ విజేందర్, యాట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటలో వ్యర్థాల తొలగింపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

19వ డివిజన్ ఎస్సార్ నగర్ రోడ్డులోని బతుకమ్మకుంట చెరువులోని వ్యర్థాలను తొలగించే పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఇటీవల మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి బతుకమ్మ కుంట సంద ర్శనకు రాగా స్థానిక మహిళలు, నాయకులు తాము బతుకమ్మలను



ఆడుతూ నిమజ్జనం చేస్తున్నామని, చెరువులోని వ్యర్థాలు, గుర్రపు డెక్కలు, డ్రైనేజీ నీరు కలవడం వల్ల కుంటలోని నీరు కలుషితమవుతుందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే కొండా మురళి స్పందించి రూ.3లక్షల20వేలు నిధులు కేటాయించి చెరువులోని వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో కొండా ఆదేశాల మేరకు పనులు ప్రారంభం అవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఓని స్వర్ణలతా భాస్కర్, బతుకమ్మ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు పల్లకొండ హరి కుమార్, కందికొండ కిరణ్ కుమార్ ఇరిగేషన్ కోఆర్డినేటర్ భాస్కర్ పాల్గొన్నారు.


భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలు

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు మూర్తి

- ముగిసిన లిబరేషన్ రాష్ట్రస్థాయి సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టు శ్రేణులను కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా నగరంలో కొత్తవాడలో గల పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి అధ్యక్షతన జరుగుతున్న సిపిఐ



ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్రస్థాయి సదస్సు (వర్క్‌షాప్) శనివారంతో ముగిసాయి. ఈసందర్భంగా మూర్తి మాట్లాడుతూ వర్తమాన రాజకీయాలు-వామపక్ష శక్తుల కర్తవ్యం అంశాలపై ఈ సదస్సులో చర్చించడం జరిగిందన్నారు. ఈ సదస్సులో అన్ని జిల్లాల ప్రతినిధులతో మాట్లాడి ప్రజాసమస్యలపై ఆందోళనలు పోరాటాలు చేయాలని పలు తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేసేందుకు సహకరించిన పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, హనుమకొండ, ఖమ్మం, జనగామ, భూపాలపల్లి జిల్లాల కార్యదర్శులు రొయ్యల రాజు, వీరు నాయక్, గుమ్మడిరాజుల సాంబయ్య, మారేపల్లి మల్లేష్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ రజిత పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికహారం తీసుకోవాలి

జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారి కే శిరీష

నవతెలంగాణ-ములుగు

గర్భిణీ, బాలింతలు మంచి పౌష్టికహారం తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారి కే శిరీష సూచించారు. సెప్టెంబర్ మాసంలో నిర్వహించే పోషణమాసం కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్, ములుగు పరిధిలోని జంగాలపల్లి-3 అంగన్వాడీ కేం ద్రంలో పోషకాహార అవ గాహన కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారిని కె శిరీష హాజరై గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణు, బాలింతలు



తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, కమరున్నీసాబేగం, ఏఎన్ఎంలు రమ, శ్రీలత, స్కూల్ ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, ఏఎస్హెచ్ఏలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

భూ కబ్జాకు అడ్డుకున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-సుబేదారి

హన్మకొండ, దీందయల్ నగర్లోని సర్వే నం. 964 లోని ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జా చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక సీపీఐ(ఎం) నాయకులు ఘటన స్థలానికి చేరుకొని కబ్జాకు అడ్డుకున్నారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయనికి సమాచారం చేరవేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు అలకుంట్ల యకయ్య మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ భూమిగా అప్పటి తహసీల్దార్ బోర్డు కూడా ఏర్పాటు చేశారని,ఆ బోర్డును రాత్రికిరాత్రి తీసేసి భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. రోజురోజుకు నగరంలో భూ కబ్జాలు ఎక్కువవుతున్నాయని, అధికారులు వెంటనే స్పందించి భూకబ్జా నుంచి ప్రభుత్వ భూమిని కాపాడి, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, పేదలకు భూములను పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో



దూడపాక రాజేందర్, బొల్లారం సంపత్, కంచర్ల కుమారస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, నోముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పోరాడాలి

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెంకట్రాములు

నవతెలంగాణ-వరంగల్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించేందుకు ఐక్యంగా పోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటి పాముల వెంకట్రా ములు పిలుపు నిచ్చారు . 12వ వర్ధంతి సంద ర్భంగా శనివారం వరంగల్ గోపాల స్వామి గుడి జంక్షన్ వద్ద ప్రముఖ స్వాతంత్ర సమ రయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో, నిజాం రాచరిక పాలనకు వ్యతి రేకంగా జరిగిన పోరాటంలో బాపూజీ పాత్ర మహోన్నతమైన దన్నారు. చేనేత తదితర చేతి వత్తుల అభివద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం



శాసనసభలో గళమెత్తి, రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవినే త్రుణప్రాయంగా వదిలిన నిస్వార్థ నాయకు డన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సారయ్య, రామకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

పర్వతగిరి : వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ, అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైస సురేష్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల వెంకన్న, రైతు విభాగం నాయకుడు అనిమిరెడ్డి రామ చంద్రారెడ్డి, సుధాకర్, రవీందర్ రెడ్డి, మల్లపాక సమ్మయ్య, కీమా నాయక్, చిట్యారి రాజు, ఏకాంతం పాల్గొన్నారు.

కాశిబుగ్గ : తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు శనివారం ఆకేన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాశిబుగ్గలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేన వెంకటేశ్వర్లు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమళ్ల లక్ష్మణ్, వివిధ పార్టీల, సంఘాల నాయకులు బైరి మురళీకష్ణ, మాటేటి అశోక్ కుమార్, మార్గం ఎల్లయ్య, దాసరి రాజేష్, గుర్రపు సత్యనారాయణ, కందుకూరి శ్రీనివాస్, అజయ్, రాఘవాచారి, ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యతో మీసేవ సర్వీసుల్లో జాప్యం

మీ సేవ జిల్లా మేనేజర్ దేవేందర్

నవతెలంగాణ-ములుగు

పది రోజులుగా హైదరాబాద్ మీసేవ స్టేట్ డేటా సెంటర్ (ఎస్డిసి)లో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మీసేవ సర్వీసుల విషయంలో ప్రజలకు కొంతవరకు జాప్యం కలుగుతున్నదని జిల్లా మేనేజర్ దేవేందర్ తెలిపారు. సర్వర్ సమస్య వలన కొంత వరకు డేటా లాస్ అయిందనీ, దానికి అనుగుణంగా జులై 10నుండి సెప్టెంబర్ 12 వరకు అప్లికేషన్ చేసుకున్న దరఖాస్తులు ఏవైతే అప్రూవ్ లేదా రిజెక్ట్ కాకుండా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయో, ఆ దర



ఖాస్తులను సంబంధిత ఏంఆర్ఓ, ఎస్ఆర్ఓ,ఎంసి అధికారుల లాగిన్ నుండి తిరిగి మీసేవ విఎల్ఈ లాగిన్‌కు పంపించబడ్డాయన్నారు. మీసేవ కేంద్రంలో మళ్లీ డాక్యుమెంట్స్ సమర్పించాలన్నారు.

మంగపేట : మీసేవ స్టేట్ డేటా సెంటర్ (ఎస్‌డీసీ)లో ఏర్పడ్డ కొన్ని సాంకేతిక సమస్యల కారణంగానే మీసేవ సర్వీసుల విషయంలో ప్రజలకు జాప్యం కలుగుతుందని మీసేవ డీఎం విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మండలానికి వచ్చిన ఆయన మండల కేంద్రంలోని పలు మీసేవ కేంద్రాలను పరిశీలించారు. జులై 10 నుండి సెప్టెంబర్ 12వరకు మీ సేవలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులు ఆ దరఖాస్తు ఫారాల నమూనాలను మీసేవ కేంద్రాల్లో అందించాలని, రుసుము తీసుకోబడదని వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు పి రమణరావు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ పాఠశాలలోనే అర్హులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను బోధించనున్నట్టుకాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు పి రమణరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాధు రమేష్‌లు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ఉమ్మడి సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల మాయలో పడి లక్షల రూపా యలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను



బోధిస్తున్నందున విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించడంతో పాటుగా వత్తి విద్య నైపుణ్యాలను సైతం నేర్పించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు దేవయ్య, మదన్మోహన్, కుమారస్వామి, రాజేశ్వరరావు, లలిత్‌కుమార్, కళ్యాణి, ధనలక్ష్మి, నర్సింగరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బ్యుల బెట్రీస్, రాజకుమారి, అనిత, రహీం, శ్రీనివాస్, సురేష్, సిఆర్‌పి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

పాఠశాల అభివృద్ధిలో తల్లితండ్రులు పాలు పంచుకోవాలని జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు పాక రమేష్ బాబు అన్నారు. జెడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో శనివారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు పాలుపంచుకోవాలని, సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతినెల మూడో శనివారం ప్రతి పేరెంట్ తప్ప కుండా హాజరుకావాలని కోరారు. విద్యార్థుల నడవడిక, మత్తు పదార్థాల అలవాట్లు, సెల్ ఫోన్ దుర్వినియోగం గురించి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ శనివారం కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఖిలా వరంగల్ తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి క్రిష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న హక్కులను కూడా లాక్కొని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు



ద్వారా, ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అడ్వైజరీ బోర్డుల ద్వారా అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సహజ మరణానికి ప్రమాద బీమా కింద రూ.6,30,000 నుండి రూ.5లక్షలకు కుదిస్తూ సహజ మరణానికి, శాశ్వతంగా వైకల్యానికి కార్మికులకు ఇచ్చే పరిహారాన్ని తగ్గిస్తూ ఈ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పేందుకు టెండర్లను పిలవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికులకు అన్ని వసతులు హక్కులు అడ్వైజరీ బోర్డు ద్వారా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల బాపు, నందబోయిన కుమారస్వామి, కుసుమ రమేష్, పిట్టల మల్లేశం, బోళ్ల నగేష్, పసునూటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ మహానగర 15వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గుండె కర్నాకర్ తండ్రి బుచ్చయ్య ఇటీవల మరణించారు. శనివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుచ్చయ్య చిత్రపటానికి పూల మాలవేసి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

రైతు ఎర్రం మల్లయ్యకు ఊరట

నవతెలంగాణ-పర్వతగిరి

నేను బతికే ఉన్నాను మహాప్రభూ అంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు కొంత ఊరట లభించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ టి. వెంకటస్వామి క్షేత్ర సాయిలు సర్వే చేపట్టి బాధిత రైతుకు శనివారం 25గంటల భూమిని రికార్డుల్లో ఎక్కించి పట్టాలో నమోదు చేయించారు. ఆ పత్రాలను రైతు మల్లయ్యకు అందించారు. దీంతో మల్లయ్య అతని కుమారుడు సంతోషాన్ని వెలిబుచ్చారు. కొందరు చేసిన తప్పిదం వల్ల పట్టా మార్పిడి జరిగిందని, దీంతో రైతు



మల్లయ్య నష్టపోవద్దని, త్వరితగతిన విచారణ చేపట్టి 25 గుంటల భూమిని రికార్డులోకి ఎక్కించి రైతు మల్లయ్య పట్టాదారు పాసుబుక్కుల్లోకి ఎక్కించినట్లు తహసిల్దార్ వివరించారు. మిగతా భూమిని కూడా త్వరలోనే ఎక్కించి రైతుకు న్యాయం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు ములుగు జిల్లాకు కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ రాక

నవతెలంగాణ-ములుగు

బీజేపీ ములుగు జిల్లా సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎంఆర్ ఫంక్షన్ హాల్ ఇంచెర్లలో ములుగు,జయశంకర్ (భూపాలపల్లి) జిల్లాల సభ్యత్వ నమోదు సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మత్స్యకార, పాడి పరిశ్రమల, మైనారిటీ వ్యవహారాల సహాయమంత్రి జార్జ్ కురియన్ హాజరవుతున్నట్లు బీజేపీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి రెండు జిల్లాల సభ్యత్వ నమోదు కమిటీ, సభ్యులు జిల్లా అధికారులు, మండల అధ్యక్షులు, మోర్చానాయకులు హాజరు అవుతారని తెలిపారు.

బాలుర ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే

నవతెలంగాణ-ములుగు

నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా ములుగు బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు క్యాతం రాజేందర్ ఆధ్వర్యంలో నోబ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ములుగులోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యాను సందర్శించి బ్యాంకులో జరుగుతున్న లావా దేవీలను బ్యాంకు అధికారుల ద్వారా



విద్యార్థులు తెలుసుకున్నారు. బ్యాంకు వారు నిర్వహిస్తున్న వివిధ రకాల ఖాతాలు, అప్పుల వివరాలు, లాకర్ సౌకర్యాలు తదితర అంశాలను డిప్యూటీ మేనేజర్ రంజిత్ వివరించారు. విద్యార్థుల సందేహాలను బ్యాంకు అధికారులు నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం పిట్టల మల్లయ్య, శిరుప సతీష్ కుమార్, మహమ్మద్ జాఫర్ అలీ, కేశబోయిన మదన్మోహన్, మహమ్మద్ హమీద్, బ్యాంకు అధికారులు మేనేజర్ రజనీకాంత్, సిబ్బంది రాజు నాయక్, దినేష్ రాజ్, గోపాల్, ప్రశాంత్, 6 నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బంధాల గ్రామపంచాయతీ పరిధిలో అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బొల్లు దేవేందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి వారి కు టుంబాన్ని ఓదార్చి, పరామర్శించి రూ.5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా



డుతూ గుమ్మడి పాపయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం ఉత్సవ్ కమిటీ మాజీ చైర్మన్ లచ్చు పటేల్, సింగిల్ విండో డైరెక్టర్ యానాలసిద్ది రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంకిడి ప్రశాంత్, గుమ్మడి మల్లేష్, తోలెం రామారావు, నాగేశ్వరావు ఆగబోయిన రామయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

టీపీఏయూఎస్ అధ్యక్షుడిగా గొల్ల కుమార్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ప్రాంత ఆదివాసి ఉద్యోగుల సంఘం (టిపిఏయూఎస్) అధ్యక్షుడిగా గొల్ల కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా కేంద్రం విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఆదివాసీ ఉద్యోగుల సమక్షంలో శనివారం జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రాంత ఆదివాసి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షునిగా గొల్ల కుమార్, ప్రధాన కార్యదర్శిగా వజ్జ విష్ణు, ఉపాధ్యక్షునిగా గోనె రవీందర్, కోశాధికారిగా లక్కీ సమ్మయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గొల్ల కుమార్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన



అందరికీ కతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగులు గంటమూరి తిరుపతి, కొత్త రవీందర్, పసులసార స్వామి, వంక సాంబయ్య, గుమ్మడి నర్సింగరావు పాల్గొన్నారు.

సీతక్కకు రుణపడి ఉంటాం

అయ్యోరి యానయ్య

నవతెలంగాణ-మంగపేట

ఏటూరునాగారం కేంద్రంగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించిన పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా కలలుగంటున్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో సీతక్క నెరవేర్చడం అభినందనీయమన్నారు. వేసవికాలం వచ్చిందంటే మారుమూల గ్రామాల్లోని పల్లెలు అగ్నికి ఆహుతి అయిన సంఘటనలు అనేకం



ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి వాటిని నెరవేర్చడంలో ముందుంటున్న సీతక్కకు ఈ ప్రాంత ప్రజలందరూ ఎల్లవేళలా రుణపడి ఉంటారని సీతక్క సేవలను యానయ్య కొనియాడారు.

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవాలి

నవతెలంగాణ-వాజేడు

విద్యార్థి దశ నుండే విద్యార్థుల్లో వైజ్ఞానిక విజ్ఞానాన్ని పెంపొందించు కుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖ రాలకు అధిరోహించవచ్చని వాజేడు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సోయం ఆనందరావు సూచించారు. శనివారం శనివారం "నో బ్యాగ్‌డే" సందర్భంగా



విద్యార్థులతో పాటు క్షేత్రస్తాయి పర్యటనలో భాగంగా భారత్ గ్యాస్ గోదాంను సందర్శించారు. ఎల్పీజీ గ్యాస్ వినియోగం, వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిల్వ చేసే పద్ధతులు, గ్యాస్ ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప్‌సింగ్, ఆనంద్, రవికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు ఆర్థికసాయం పంపిణీ చేశారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం గుగులోతు చంద్రమ్మ మృతి చెందగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ విచారం వ్యక్తం చేశారు. అనంతరం అతని కుటుంబ సభ్యులని పరామ ర్శించి, 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, బాదావతు వీరు నాయక్, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, భూక్య రవి, ఆకుల అశోక్, బాదావతు బాలు, ఒంటరి బాబు, షేక్ ఖయాజ్, తేజావత్ శివ, సురేష్, దేవేందర్, గోడిషాల రాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్లను కూల్చొద్దు

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్



పేదల గృహాలను కూల్చోదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుండ కుంట కాలనీలో చీపిరి యాకయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ. మహబూబాబాద్ పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రెక్కాడితే కడుపు నిండే పేద ప్రజలు ఇండ్లు కట్టుకొని కూలి పనులు చేసుకుని బతుకుతున్నారన్నారు. ఈ పేదలకు 58 జీవోల పట్టాలు వచ్చాయి. ఇంటి నెంబర్లు వచ్చాయి. ఇందిరమ్మ ఇండ్లువచ్చాయి. కరెంటు బిల్లులు వచ్చాయి. రేషన్ కార్డులు ఉన్నాయి. ఆధార్ కార్డులు ఉన్నాయి. ఓటర్ కార్డులు ఉన్నాయి. మూడు పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు మారాయి. ఇన్ని ఆధారాలు ఉన్నా తర్వాత ఇండ్లను కూలుస్తామని ఎందుకు నోటీసులు ఇస్తున్నారు.. ప్రజలను ఎందుకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఎకరాల కొద్ది ఆక్రమణకు గురైన భూములను వెలికి తీసి ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేదలకు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకొని ఇండ్లను కూల్చొద్దని డిమాండ్ చేశారు. లేని వేడల పేదల పక్షానసీపీఐ(ఎం) పార్టీ నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యురాలు చాగంటి భాగ్యమ్మ, శాఖా కార్యదర్శి పూల సురేష్, సభ్యులు గుండ్ల భిక్షపతి. మచ్చ వెంకన్న, పూల ఉపేందర్, బేతమల వెంకటాద్రి, మీసాల రాణి చేరాల రాజు, దుడ్డేల సుజాత, దొడ్డెల సురేష్, వంకాయల చంటి, బట్టు సురేష్‌లు పాల్గొన్నారు.

యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రజలు, యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలని నెల్లికు దురు ఎస్సై సిహెచ్.రమేష్ బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్‌లు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ-సేవా కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి, పూలమాలవేసి, ఆయన సేవలను శనివారం గుర్తుకు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో బంటు కవిరాజు, ముక్కెర ప్రకాష్ బాబు, రఘురాం, భూక్యా నాగేశ్వరరావు, పెద్దూరి వెంకటేశ్వర్లు, కక్కెర్ల రామ్మూర్తి, దూపటి శ్రీనివాస్, ఎనమాల సుధాకర్, లాడే మహేందర్, కందికొండ బాబు, కూన సతీష్, దేశెట్టి యాకన్న, అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాధవీ, వర్షిత, నందీశ్వర్, నవీన్, నరేష్, లోకేష్, శ్రీధర్, రాజేష్, సురేష్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కేసముద్రం మండల సర్వ సభ్య సమావేశాన్ని స్థానిక జడ్పీఎస్ కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బాలాస్టి రమేష్‌లు హాజరై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులు కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గుండు సురేందర్‌ను, ప్రధాన కార్యదర్శిగా అర్పణపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఎస్.నర్సింహ రాజు ను ఉపాధ్యక్షులుగా, ఎస్.రాధిక, కొమ్ము రాజేందర్‌లను జిల్లా కౌన్సిలర్లుగా, చీకటి వెంకట్రామనర్సయ్య, బి.అంజయ్య ఎం.సదయ్యలు కార్యదర్శులుగా, జి.మోహనకృష్ణ, బి.చందర్, వి.నర్సయ్య, యూ.ప్రణయ్‌కుమార్, వివిధ కమిటీల కన్వీనర్లుగా జి.శ్రీనివాస్, ఎ.ప్రణీత, కోడెం శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా ఎ.సురేష్, ఎస్.రఘుప్రసాద్, ఎం.శ్రీనివాస్, ఎ.అరుణ్‌కుమార్, జి.చిన్నమ్మ వి.శ్యామలతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం బి.రాజు, కార్యకర్తలు జి.యాదగిరి, మునీర్ అహ్మద్, ఎస్.సత్యం, ఎన్.శైలజ లు పాల్గొన్నారు.

ధాతృత్వం చాటిన చిలువేరు సమ్మి గౌడ్

మృతురాలి కుటుంబానికి పరామర్శ.. ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ- కేసముద్రం రూరల్:

కేసముద్రం స్టేషన్ కిష్టాపురం కి చెందిన సగురం భాస్కర్, సగురం యాకయ్యల తల్లి సగురం లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. దహన సంస్కారాలకు ఆనిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని లక్ష్మి పార్థివ దేహానికి సందర్శించి నివాళులర్పించారు. బాధితురాలి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకురూ.3వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జల్లంపల్లి శ్రీను, లింగాడపు యాకన్న, కొంగరి శ్రీను, జల్లంపల్లి శ్రీను, కొంగరి రమేష్, బిర్రు యుగేందర్, తాళ్లూరి కుటుంబ, తేళ్ళ ఆనంద్,కొంగరి అనిల్, జల్లంపల్లి భిక్షపతి, జల్లంపల్లి సాయిబాబా, కొంగరి అర్జున్, జల్లంపల్లి శ్రీకాంత్, సుధాకర్, మనోజ్, మైదం భిక్షపతి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

పూర్వ ప్రాథమిక విద్య అందించే విధానాన్ని ఉపసంహరించుకోవాలి

సీడీపీవో లక్ష్మికి వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-డోర్నకల్/గార్ల:

అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేసేందుకు అంగన్ వాడీ సెంటర్‌లలో మూడో తరగతి పూర్వ విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రారంభించే ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అర్జ్యాతండా అంగన్‌వాడీ కేంద్రంలో ఈ విధానాన్ని ప్రారంభించడాన్ని విరమించుకోవాలని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం సీడీపీవో లక్ష్మీ కి శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఐసిడియస్ నిర్వీర్యం చేసి పేద ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలను దూరం చేయడంతో పాటు అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ఉపాధికి తీవ్రమైన నష్టం కలిగించే ఈ ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డోర్నకల్ ప్రాజెక్టు నాయకురాలు గుగులోతు సరోజ, కనుక సంధ్య కుమారి, నీరుడు భద్రకాళి, చిట్టెమ్మ తదితరులు ఉన్నారు.


పాత పెన్షన్ పునరుద్దరనే ఏకైక పరిష్కారం..

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ విధానం ప్రస్తుత సీపీఎస్ విధానానికి మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ స్పష్టం చేశారు. శనివారంటిఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కురవి మండలంలోని మొగిలిచర్ల, రాజోలు, నల్లెల్ల, మోదుగులగూడెం తదితర పాఠశాలలో పాల్గొని ఈసందర్భంగా యాకూబ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన ఏకీకృత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా సీపీఎస్‌ను రద్దు చేసి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్, బి.బాబు, ఆర్ సురేష్, రాజు, సలీం, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

నవతెలంగాణ-బయ్యారం:



మండల పరిధిలోని గంధంపల్లి, కొత్తపేట గ్రామాలలో శనివారం బాధిత కుటుంబాలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన జాటోత్ శ్రీను కుటుంబాన్ని, సింగారం టు కాలనీ హైమత్ తల్లి మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో బొమ్మకంటి రాంబాబు, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్, పెనుగొండ పుల్లయ్య, దానిసరి భద్రయ్య, ఉన్నం రామయ్య, పుల్లూరి బాలరాజు, పసుపులేటి సతీష్, బోడ సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసంబద్ధమైన టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు ఉపసంహరించాలి



టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం

నవతెలంగాణ మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట టీచర్లు తక్కువగా, టీచర్లు ఎక్కువగా ఉన్న చోట పిల్లలు తక్కువగా ఉన్నారని దీనిని సర్దుబాటు చేయాలనే పేరుతో విద్యాశాఖ జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలు అసంబద్ధంగా ఉన్నాయని, ఉన్న విద్యార్థులు కూడా వెళ్లిపోయేలా చేసి బడుల మూసివేతకు దోహదం చేసేలా ఉన్న ఆ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం డిమాండ్ చేశారు శనివారం మహబూబాబాద్ టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో అత్యవసరంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీశైలం మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 11 మంది పిల్లలున్న చోట ఇద్దరు ఉపాధ్యాయులు, 60 మంది ఉన్న చోట కూడా ఇద్దరే ఉపాధ్యాయులను ఉంచాలని ఆదేశించడం ఎంత అసంబద్ధంగా ఉంఎం విద్యా శాఖ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ఐదు తరగతులకు పద్దెనిమిది సబ్జెక్టులను ఇద్దరు ఉపాధ్యాయులు ఏవిధంగా బోధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులను పూర్తిగా దూరం చేసేలా ఈ నిబంధనలు ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో 40 మంది పిల్లలు దాటితే ముగ్గురు టీచర్లను ఇచ్చి ఇప్పుడు తీయడం ఎందుకో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎనిమిదేళ్ల క్రితం రూపొందించిన కాలం చెల్లిన నిబంధనలనే ఇప్పటికీ అమలు చేయడం సరికాదన్నారు. ఈనిబంధనలు యథావిధిగా అమలు చేస్తే ఉన్నత పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులపై మోయలేని భారం పడుతుందని, ఇది విద్యా ప్రమాణాలపై, ఫలితాలపై ప్రభావం చూపుతుందన్నారు. అసంబద్ధంగా ఉన్న సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలని డిమాండ్ చేశారు. మూసివేసిన బడులను తెరిపిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఉన్న బడులను మూసివేసే విధానాలను అమలు చేస్తున్నారని, చెప్తున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన ఉండాలని ఉపాధ్యాయులు భావిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో యాకయ్య, శ్రీనివాస్, పద్మావతి, మధుసూదన్, ప్రవీణ్, రాజులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)లో యువకుల చేరిక

ఎర్ర జెండాలు కప్పి స్వాగతించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలోని నాగులకుంట ప్రాంతంలో చిలుకూరి మణిరత్నం తోపాటు 10 మంది యువకులు సిపిఎం లో చేరారు. వీరిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీ నిర్వహిస్తున్న పోరాటంలో తమ వంతుగా పాల్గొనేందుకు కమ్యూనిస్టు పార్టీలో చేరినట్లు యువకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యువకులను సీపీఐ(ఎం) పార్టీలోకి స్వాగతం పలికిన అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరిగేది ఎర్రజెండా సీపీఐ(ఎం) పార్టీతోనే కాబట్టి యువకులు పార్టీలో చేరినట్లుగా తెలిపారు. రాబోయే రోజుల్లో యువకులకు సీపీఐ(ఎం) పార్టీలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చిలుకూరి మణిరత్నం మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ పేదవాళ్లకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు జనగామ పట్టణంలో సమస్యల మీద పోరాడుతున్నది అని చెప్పారు. ఆ పోరాటంలో మా వంతు మేము కూడా పేదలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పాము కష్ణమూర్తి, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్, బాల్య వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం తదితరులు పాల్గొన్నారు.

స్పందించండి.. సత్ఫలితాలు తెస్తాం..

విద్యార్థుల బాధ్యత పంతుళ్లకేనా.. తల్లిదండ్రులకు పట్టదా..?

400 మంది విద్యార్థులకు నలుగురు పేరెంట్స్ హాజరు

విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

మీరు స్పందించండి, మీ పిల్లల విద్యా విషయల్లో మమ్మల్ని ప్రశ్నించండి.. పాఠశాల సమస్యల పరిష్కారంలో పాలుపంచుకోండి.. మేము మంచి ఫలితాలు తెస్తామని కల్వల ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శనివారం పాఠశాలలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నవీన్ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులుగా మీరు స్పందించాలి.. ప్రశ్నించాలి అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తమ పిల్లల చదువు, ఉపాధ్యాయుల బోధనా విధానం, తదితర వివరాల కోసం విధిగా వారానికోసారైనా పాఠశాలను సందర్శించాలని తల్లితండ్రులను కోరారు. పాఠశాలలో ప్రధానంగా నీటి సమస్య వుందని ఆ సమస్య పరిష్కారంలో తమ వంతు సహకారం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులను నవీన్ కోరారు. విద్యార్థుల క్రమశిక్షణ, వేషధారణ, విద్యా విషయంలో కఠినంగా ఉంటామని అందుకు మీ సహకారం వుండాలని కోరారు. స్టడీ హవర్స్ ప్రారంభిస్తామని చెప్పారు. అపారమైన అనుభవం, ఉన్నతమైన అర్హతలు వున్న ఉపాధ్యాయుల బృందం ఇప్పుడు అందుబాటులో ఉందని, వారి అనుభవాన్ని, అర్హతలను వినియోగించుకుంటే విద్యార్థుల భవిష్యత్‌కు మంచి పునాది అవుతుందన్నారు.

నలుగురు విద్యార్థుల తల్లిదండ్రుల హాజరు.. !



విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం కేసముద్రం (కల్వల) ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శనివారం ఉదయం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశాన్ని పరిశీలిస్తే 422 మంది విద్యార్థులుంటే నలుగురు తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరయ్యారంటే, తల్లిదండ్రులకు తమ పిల్లల చదువుమీద ఎంత శ్రద్ధ వుందో అర్థమవుతోంది. తల్లిదండ్రులు తాము సంపాదించేది, శ్రమించేది తమ పిల్లల చదువు, భవిష్యత్ కోసం అంటారు.రండి, సమస్య చెప్పండి, సలహా ఇవ్వండి, మీ పిల్లలు, మా విద్యార్థుల భవిష్యత్‌కు మంచి మార్గం వేద్దామని ప్రధానోపాధ్యాయులు పిలుపునిస్తే తల్లిదండ్రుల హాజరు కనీసం పావులావంతు కూడా లేదు. ఇది ఆలోచించాల్సిన అవసరం. ఈ విషయంపై తల్లిదండ్రులకు తెలియచెప్పాల్సిన భాధ్యత కూడా వుంది. సాయంత్రం 5 నుండి ఉదయం 8 వరకే వుంటారు, మిగతా సమయం స్కూల్లో వుంటారు, కాబట్టి ఉపాధ్యాయులదే మా పిల్లల బాధ్యత అనేకన్నా, మేం ఇంటికాడ చూసుకుంటాం,..మీరు బడిలో చూసుకోండి.. అనడం రెండు చేతులతో చప్పట్లు కొట్టినట్లు ఉంటది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజికి భారతరత్న ఇవ్వాలి

శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్



నిఖార్సయిన తెలంగాణవాది కొండా లక్ష్మణ్ బాపూజికి భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నాడు. కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ. వర్ధంతి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పోరాటాల స్ఫూర్తి ప్రధాత, గొప్ప ప్రజాస్వామిక మానవతావాది కొండా లక్ష్మణ్ అని కొనియాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915వ. సంవత్సరంలో ఇదేరోజు కొండా లక్ష్మణ్ బాపూజీ భౌతికంగా మనమధ్య లేక పోయినా వారు చూపిన పోరాట స్ఫూర్తి తెలంగాణ భవిష్యత్ తరాలకు దిక్సూచి అని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు నారాయణ్ సింగ్, పద్మశాలి సంఘం నాయకులు కొండి సాయికిరణ్ నేత, దొంతు నరేష్ నేత, దొంతు ఉమతో పాటు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణేష్ శోభా యాత్ర

నవతెలంగాణ-గార్ల:



గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని 14 రోజులపాటు పూజలందుకున్న గణేష్ నిమజ్జనం వేడుకలను మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో రెడ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ శోభయాత్రను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయంగా వస్తున్న ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చిన్నారులు, మహిళలు, యువతి, యువకులు,కమిటీ సభ్యులు కలిసి కోలాహలంగా ఉట్టికొట్టే కార్యక్రమం వేడుకను నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధులలో మేళతాళాలతో గణపతి విగ్రహాన్ని ఊరేగించి సమీపంలోని కొండలమ్మ చెరువులో నిమజ్జనం చేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను పద్మశాలి సంఘ భవనం నందు నిర్వహించారు. . ఈసమావేశంలో అధ్యక్షులు సామల నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో స్వరాజ్య పోరాటం నుంచి స్వరాష్ట్ర పోరాటం వరకు సాయుధ పోరాటం నుంచి సామాజిక పోరాటం వరకు ప్రధాన భూమిక పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు మార్గదర్శకుడిగా ఉండాలని అతని ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే అతనికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు సామల నరసయ్య, కోశాధికారి మామిడాల శ్రీనివాం, ఉపాధ్యక్షులు సామల ఉపేందర్, మండల కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య, సలహాదారులు సామల లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శులు మాద కుమార్, బత్తుల కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, యువజన సంఘం బాధ్యులు బత్తుల వీరన్న, కార్యవర్గ సభ్యులు కుసుమ సాంబమూర్తి, రాపాక వెంకటేశ్వర్లు, ముల్క వెంకటేశ్వర్లు, సామల వెంకటేశ్వర్లు, లెగిసెట్టి భాస్కర్, నాగేశ్వరరావు, సామల రామస్వామి, సామల వీరయ్య, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో పాల్గొనుటకు టీంల సెలక్షన్

నవతెలంగాణ-గూడూరు



అటవీశాఖ ఆధ్వర్యంలో నెల 29, 30 తేదీలలో జరబోయే జోనల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ లో పాల్గొనుటకు గూడూరు అటవీ శాఖ డివిజనల్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం క్రీడల్లో పాల్గొ నేందుకు టీంలను సెలక్షన్ చేశారు. వాలీబాల్ ప్రాక్టీస్ నిర్వహించారు. గూడూరు అటవీ అధికారి బానోత్ సురేష్. కొత్తగూడ, గంగారం, అటవీ శాఖ సిబ్బందితోపాటు మహబూబాబాద్ జిల్లాలోని అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

వివోఏల డబ్బుల రికవరీలో జాప్యం చేయడంలో అంతర్యం ఏమిటి..?

మహిళా సంఘాల గ్రూపు సభ్యులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలం లోని అమ్మాపురం గ్రామంలోని మహిళా సమైక్య సంఘాలలో జరిగిన అవినీతి గురించి ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ మహిళా సంఘాల డబ్బులు రికవరీ చేయడంలో సంబంధిత జిల్లా అధికారులు గత మండల అధికారుల తీరు ఏమిటని మహిళా సంఘాల సభ్యులు కొలిపాక విజయ, జలగం నాగమ్మ, జంపాల శోభ, డొనుక ఉపేంద్ర, యాకాంత, మంజులలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. శనివారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలోని రైతు వేదికలో మహిళా సంఘాల జిల్లా అధికారులు, మండల అధికారులు మహిళా సంఘాల సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మహిళా సంఘాల సభ్యులు జిల్లా మండల అధికారులను ఐదు సంవత్సరాలుగా విచారణ చేస్తూనే ఉన్నారు. ఇంకెప్పటికి పూర్తవుతుందని అధికారులను నిలదీశారు. ఈ అవినీతి జరిగిన డబ్బుల రికవరీలో జిల్లా అధికారుల తీరుతోనే దాటవేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అవినీతి సొమ్మును తక్షణమే రికవరీ చేసి మహిళా సంఘాల సభ్యులను ఆదుకోవాలని... తక్షణమే నూతన సీఏ లను నియమించాలని, మహిళా సమైక్య సంఘాలకు నూతన లోన్లు శ్రీనిధి పీఎఫ్, వెలుగు లోన్లు ప్రతి ఒక్కరికి మంజూరయ్యే విధంగా జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మహిళా సమైక్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం.. మందుల పంపిణీ..

నవతెలంగాణ -మరిపెడ

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని పగటిపూట కుట్టే దోమలతోనే డెంగు జ్వరం వస్తుందని ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని మర్రిగూడెంకాలనీలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం చంద్రకళ, ఎంఎల్‌హెచ్ పి.తరుణి, జన వికాస సంస్థ కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు గణిత, జ్యోతి, మాధవి, గ్రామపంచాయతీ కారోబర్ అలవాల యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఉష, కుమ్మరికుంట్ల సమ్మక్క, మాచర్ల వీరభద్రం,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-నెల్లికుదురు

68 నెల్లికుదురు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలు ఈనెల 25వ తేదీ శుక్రవారం మండలంలోని యూపీఎస్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు సంబంధించిన 14, 17 సంవత్సరాలలోపు బాల బాలికలకు క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండల ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య శనివారం తెలిపారు ఈ క్రీడోత్సవాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ క్రీడలలో పాల్గొను విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క ఆధార్ కార్డు, పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్ వెంట తీసుకొని రాగలరని తెలిపారు. ఈ క్రీడా పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని ఇట్టి క్రీడలలో సెలెక్ట్ కాబడిన క్రీడాకారులు జోనల్ స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు.

యమగానిని పరామర్శించిన గోపా సంఘం నేతలు..

నవతెలంగాణ-మరిపెడ

కల్లుగీత కార్మికసంఘం (కేజికేఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్నగౌడ్ తండ్రి జానయ్య ఇటీవల మృతిచెందగా ఆయనను గోపా సంఘం నేతలు పరామర్శించారు. శుక్రవారం మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలో జానయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ జానయ్య మృతికి సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గోపా మహబూబాబాద్ జిల్లాఅధ్య క్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చీకటి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సీహెచ్. శ్రీనివాస్, గోపా కురవి మండల అధ్యక్షులు బాలగాని నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు సైనికుల్లా పనిచేయాలి

మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి



నవతెలంగాణ-గూడూరు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త, పార్టీ నాయకులు సైనికులల్లా పనిచేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చిదురు వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రానున్న ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. తదుపరి మండల పార్టీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.రహీం పాషా, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, సంపంగి రాములు. రాంచందర్, భూక్య సురేష్ నాయక్. బొంతరాములు మండల కుమార్, వాంకుడోత్ వెంకన్న ఎండీ.హైమద్ కొమురయ్య. కోరే మల్లయ్య చీదురు అనిల్, బానోత్ సునీల్, చదవాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో పిడుగు పడి రెండు గేదేలు మృతి

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన చింతల కోటేశ్వరరావు అనే రైతుకు చెందిన రెండు గేదెలు శనివారం ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు పడి రెండు గేదెలు దుర్మరణం పాలైన విషాద సంఘటన చోటు చేసుకుంది. భాధిత రైతు కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలోని అంగోత్ తండా సమీపంలో గేదెల ను మేపుతుండగా ఒక్క సారిగా పిడుగు పడి సుమారు రూ.రెండు లక్షల ం విలువ చేసే పాడి గేదెలు మృతి చెందాయని ఆవేదన వెలిబుచ్చారు. మృతి చెందిన గేదెలకు సంబంధిత అధికారులు పోస్టు మార్టం నిర్వహించారు. పిడుగు పాటుకు గురై గేదెలు మృతి చెందిన రైతు కోటేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కోరారు.

నవతెలంగాణ
జయశంకర్ భూపాలపల్లి
8
ఆదివారం | సెప్టెంబర్ 22, 2024 | www.navatelangana.com

శ్రీ నారాయణ హైస్కూల్‌లో బ్లూ కలర్ డే వేడుకలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ లో శనివారం బ్లూ కలర్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నీటిని కాపాడండి మన మాతృభూమిని రక్షించండి అనే అంశంపై బ్లూ కలర్ డే జరుపుకున్నారు. పిల్లలు మోడల్స్, చార్ట్లు తయారు చేసి, సేవ్ ది ఎర్త్ అనే థీమ్‌ను ప్రచారం చేస్తూ స్కిట్‌లు, డ్యాన్స్, పాటలు పాడారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ రవి, కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మోడల్‌స్కూల్‌లో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం..

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. టీజీటీ-తెలుగు, టీజీటీ-ఇంగ్లీష్, పీజీటీ ఎకనామిక్, పీజీటీ సివిక్స్ ఉపాధ్యాయ పోస్టులకు సంబంధిత సబ్జెక్ట్ లో పీజీ బీఈడీ, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు .

కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గోనె భాస్కర్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హెలెన్ మేయర్ డెవలప్‌మెంట్ సొసైటీ పాఠశాలలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గోనె భాస్కర్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగవతం భిక్షపతి, కవటం ప్రభాకర్, కుసుమ చంద్రమోహన్, కుసుమ సుధాకర్, దాసరి సుదర్శన్, అడ్డగట్ల శ్రీధర్, షేర్ కుమార్‌స్వామి, జల్లి రమేష్, శేఖర్, నాని, తవుటం అశోక్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కందుకూరి కృష్ణ ఎన్నిక

నవతెలంగాణ-రేగొండ:

రేగొండ మండల కేంద్ర ఫ్రీవిల్ యూత్‌అసోసియేషన్ అధ్యక్షులుగా కందుకూరి కష్ణమాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో ఫ్రీవిల్‌యూత్ ఆధ్వర్యంలో గత 17 యేండ్లుగా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని పద్మశాలి సంఘం నాయకులు, గౌరవ అధ్యక్షులు నామాల రమేష్ ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కాగా ఫ్రీవిల్ యూత్ అధ్యక్షుడిగా కందుకూరి కృష్ణా మాచారి ఏకగ్రీవంగా కమిటీ సభ్యుల మేరకు నియామకం జరిగినట్లు నామాల రమేష్ తెలిపారు. అలాగే ఉపాధ్యక్షులుగా సామల సాంబయ్య నియామకం అయినట్లు వారు పేర్కొన్నారు. కాగా నూతనంగా ఫ్రీవిల్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణమాచారి తనపై నమ్మకంతో యూత్ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు కృషి చేస్తానని యూత్ క్లబ్ కు అండజేస్తానని ఆయన పేర్కొన్నారు.

లక్ష్మన్ బాపూజీకి నివాళి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

హైదరాబాద్ గాంధీభవన్‌లో నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రము ఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం వారికి ఘన నివాళులు అర్పి ంచారు. ఈకార్యక్రమంలో భూపా లపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నారం మాజీ తాజా ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, జిల్లా యువత నాయకుల పరశువేన నగేష్ యాదవ్, మండల నాయకులు శేఖర్ రెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యూఐ సెక్రటరీ మంచినీళ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



లాభాల వాటా 33 శాతం ఏఐటీయూసీ పోరాట ఫలితమే..

ఏఐటీయూసీ నాయకులు



నవతెలంగాణ -కోల్ బెల్ట్ :

2023-24 ఆర్థిక సంవత్సరం సింగరేణి సాధించిన లాభాలలో 33శాతం వాటా కార్మికులకు ఇప్పిచ్చిన ఘనత ఏఐటీయూసీదే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్ లు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో సింగరేణి యాజమాన్యం కార్మికులకు 33 శాతం లాభాల వాటా ప్రకటించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. నిరంతరం కార్మికుల సంక్షేమం లాభాల బాట సాధనకు కృషి చేసిన ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్‌లకు కార్మికులు, ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ పక్షాన ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు నూకల చంద్ర మౌళి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు గురువులకు విద్యార్థుల పాదపూజ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు గురువులకు పాదాలు కడిగి పూలతో పూజ చేసి ఆ నీళ్లను తలపై చల్లుకుని, వారి ఆశీస్సులు తీసుకుని తల్లిదండ్రుల పట్ల వారికున్న ప్రేమను, భక్తిని చాటుకున్నారు. వారి తల్లిదండ్రులు పూలు, అక్షింతలు వేసి పిల్లల్ని ప్రేమగా దీవించారు. తల్లిదండ్రుల పట్ల పిల్లల్లో ప్రేమ అనుబంధం దెబ్బతింటున్న ఈరోజుల్లో మహదేవపూర్ బాయ్స్ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల పిల్లల్లో ప్రేమ ఎన్నడూ తగ్గదని నిరూపించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, శ్రీలత, లచ్చయ్య, అనిల్ కుమార్, సుదయ్య, సమ్మయ్య షాజహాబేగంలు పాల్గొన్నారు.

విద్యార్థుల జ్వరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు చల్ల మొండయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యార్థులు విష జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని కోరారు. ఈకార్యక్రమంలో హై స్కూల్ ఇన్‌ఛార్జ్ హెచ్ఎం భజన్ నాయక్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం అంగన్‌వాడీ కేంద్రంతో శనివారం మహదేవపూర్ ప్రాజెక్ట్ అధికారి రాధిక, సూపర్‌వైజర్ రమాదేవి ఆదేశాల మేరకు పోషక మాసాలో భాగంగా పోషక విలువలపై గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మంచి పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలనే వివిధ రకాల కూరగాయలతో ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, చంద్రిక శాంత కార్యదర్శి, అంజలి, ఏఎన్ఎంలు కనకదుర్గ, శైలజ, ఆశ వర్కర్లు శ్రీదేవి, సారక్క, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాదాఘాతానికి గేదె మృతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బీరం బాబుకు చెందిన సూడి గేదె శనివారం విద్యుత్ షాక్‌తో మతి చెందినట్లు బాధితులు తెలిపారు. ఉదయం మేత కోసం ఊరి చివరలో గల ఆలయం సమీపంలో మేత మేస్తుండగా ఒకేసారి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్టు బాధితులు తెలిపారు. సుమారు రూ.50 వేల విలువగల గేదె విద్యుత్త అధికారుల నిర్లక్ష్యంతో గేదె మృతి చెందినట్లు బాబు తెలిపారు. తనకు నష్టపరిహారం ప్రభుత్వం మంజూరు చేయాలని ఆయన కోరారు.



మహిళలపై జరుగుతున్న దాడులను నిర్మూలించాలి

కైలాష్ సత్యవతి చిల్డ్రన్స్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ శాస్త్రాల తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళలపై జరుగుతున్న దాడులను నిర్మూలించాలని కైలాష్ సత్యవతి చిల్డ్రన్స్ ఫౌండేషన్ అక్సెస్ టూ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో జిల్లా కో-ఆర్డినేటర్ శాస్త్రాల తిరుపతి ప్రభుత్వానికి సూచించారు. శనివారం భూపాలపల్లి మండలం లోని జంగేడు ప్రభుత్వ పాఠశాలలో నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై శాస్త్రాల తిరుపతి ఆధ్వర్యంలో జంగేడు కేజీబీవీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై అనేక అత్యాచారాలు, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా నిర్మూలించి శక్తివంతమైన భారతదేశం కోసం యువతరం పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మండల బ్లాక్ కో-ఆర్డినేటర్ సిలువేరు కవిత, బూర్గుల వెన్నెల, ఇనుగాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ వుడ్ పాఠశాలలో మాక్ పోలింగ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈసం దర్భంగా పాఠశాల విద్యార్థులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా వివిధ కేటగిరిలలో పాల్గొని నామినేషన్లు దాఖలు చేయడం, ఓట్లు వేయడం, ఓట్లు లెక్కించడం, గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం తదితర అంశాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎన్నికల సందడి నెలకొంది. ఈమాక్ పోలింగ్‌లో పోలింగ్లో 700 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్‌కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలంలోని అంబటి పెల్లి పాఠశాలలో శనివారం వెలమనూరి ఫౌండేషన్ హెల్పింగ్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ తాజా జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, హై స్కూల్ ఇన్‌ఛార్జ హెచ్ఎం బజన్‌నాయక్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చల్ల మెండయ్య, విద్యార్థినివిద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.